ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్

: fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


25-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 235 పేజీలు: 10+4 వెల: 6.50



బల్వంత్‌ను ఇంకా ఎందుకు ఉరి తీయలేదు: సుప్రీం 5

ఆసియా కప్‌లో ఫైనల్‌కు భారత్ 7


# 'స్థానిక' సందడి షురూ




## 42 శాతం రిజర్వేషన్ల ఖరారుకు సిద్ధమైన ప్రభుత్వం

## బిసి రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

## మహిళలకు 50% రిజర్వేషన్లు త్వరలో డ్రా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 24:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. వార్డు సభ్యుడి నుంచి జెడ్పీ స్థానాల వరకు జిల్లాల కలెక్టర్లు రిజర్వేషన్లు రూపొందించారు. ఆయా నివేదికలను బుధవారం సాయంత్రం ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. వాటి ఆధారంగా సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయనుంది. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే మహిళలకు 50శాతం రిజర్వేషన్లను త్వరలో డ్రా పద్ధతిలో నిర్ణయించనున్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏర్పాట్లు జరిగిపోయాయి. ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపిటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వే షన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13జడ్పీ, 237ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు

>>2



# గ్రూప్-1పై ఊరట

## ఫలితాలు నిలిపివేస్తూ సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచి స్టే

## తుది తీర్పునకు లోబడి నియామకాలు జరపాలని ఆదేశం

## అక్టోబరు 15కు కేసు విచారణ వాయిదా

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 24:** గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం తిరిగి చేపట్టాలని .. లేనిపక్షంలో తిరిగి పరీక్షలను నిర్వహించాలంటూ ఈ నెల 9న సింగిల్ బెంచ్ వెలువరించిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1పై సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి)తోపాటు గ్రూప్-1 మెరిట్ అభ్యర్థులు దాఖలు చేసిన అప్పీళ్లపై బుధవారం హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. తదుపరి విచారణను వచ్చే నెల15కి వాయిదా వేసింది. డివిజన్ బెంచ్ఇచ్చిన స్టేతోగ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగినట్టయింది. గ్రూప్-1 నియామకాలు

>>2

### అర్ధరాత్రి తర్వాత విడుదలైన తుది ఫలితాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 24:** గ్రూప్ వన్ అంశంలో టిజిపిఎస్‌సికి హైకోర్టులో ఊరట లభించిన వెనువెంటనే బుధవారం రాత్రి పొద్దుపోయాక టిజిఎపిఎస్‌సి గ్రూప్‌వన్ ఫలితాలను వెల్లడించారు. సింగిల్‌బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టేవిధించడంతో గ్రూప్‌లో

>>2



# రేపు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు

## 29న గిన్నిస్ బుక్ బతుకమ్మ వేడుక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు24:** ఈనెల 29న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు, 26న ముఖ్యమంత్రి పాల్గొనే బతుకమ్మ కుంటలో బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

>>2

# రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక



## 78 రోజుల బోనస్‌కు కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. అలాగే కేబినెట్ బీహార్‌లో పలు

>>2

# 'ఓజీ' టికెట్ ధరల పెంపునకు బ్రేక్

## ప్రభుత్వ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు24:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఓజీ' విడుదలకు ఒక్కరోజు ముందు ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ సినిమాకు సంబంధించి బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 'ఓజీ'

>>2

# వాయు 'గండం'

## 30 దాకా భారీ వర్ష సూచన



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్,సెప్టెంబరు24:** తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతా వరణ శాఖ వెల్లడించింది. అల్పపీ డనాల ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావ రణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తు తం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవ కాశం ఉందని తెలిపింది. 25న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మరొక్క అల్పపీడనం ఏర్పడే అవ కాశం ఉందని వెల్లడిం చింది. ఈ నెల 26

>>2

# రూ. 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ వాల్

## పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం.. వరంగల్ ఎన్ఐటి నిపుణులతో నాణ్యతా పరీక్షలు

## రెండు వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ పనులను మానిటరింగ్ చేస్తున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి

2



పాట్నాలో బుధవారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే, రాహుల్ గాంధీ

# 'ఓటు చోరీ'పై 5 కోట్ల సంతకాలతో నిరసన

## ఎన్నికల సంఘానికి నివేదించాలని సిడబ్ల్యుసి సమావేశంలో నిర్ణయం

## రాహుల్ త్వరలో హైడ్రోజన్ బాంబు పేల్చుతారు: జైరాంరమేష్

**పాట్నా,సెప్టెంబరు 24:** ఓట్ల ప్రత్యేక రివిజన్ అంటూ తలపెట్టిన సర్ కార్యాచరణ దేశంలో ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు తెచ్చిపెడుతుందని కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ సమావేశం అభిప్రాయపడింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ టూల్‌కిట్‌నుంచి వచ్చిన మరో కుట్రపూరిత ఉపాయమే 'సర్' అని వర్కింగ్ కమిటీలో పెద్దలు అభిప్రాయపడ్డారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన వర్కింగ్‌కమిటీ సమావేశంలో రెండు తీర్మానాలను ఆమోదించారు. ఒకటి రాజకీయంగా మరింతగా ఇండియాకూటమి చైతన్యం కావడం, మరోటి బీహార్ ఓటర్లకు ఓట్‌చోరీని ప్రతిఘటించాలనిపిలుపుని వ్వడం అని నేతలు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీమాజీ చీఫ్ రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్‌మాకెన్, ప్రధాన కార్యదర్శులు కెసివేణుగోపాల్, సచిన్‌పైలట్, జైరామ్‌రమేష్‌లతోపాటు బీహార్ చీఫ్ రాజేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. సమావేశం వివరాలను ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వానికికౌంట్‌డౌన్‌ప్రారంభం అయిందని, రెండునెలల్లో బీహార్‌లో

>>2

# 71 మంది మావోయిస్టులు లొంగుబాటు

## వారిలో 21 మంది మహిళలు

**చర్ల, ప్రభాతవార్త:** గడిచిన నాలుగు దశాబ్ధాలుగా దండకారణ్యం ప్రాంతంలో సామంతర పాలన నడిపిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పార్టీకు దిశానిర్ధేశం

>>2



దంతెవాడ జిల్లాలో బుధవారం లొంగిపోయిన మావోయిస్టులు

# పేదల ఆత్మగౌరవ చిహ్నాం ఇందిరమ్మ ఇళ్లు

## కోల్డ్ స్టోరేజీలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఏదులాపురంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న మంత్రి పొంగులేటి


**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త : ఖమ్మం:** రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదల ఆత్మగౌరవ చిహ్నాం ఇందిరమ్మ ఇండ్లని తెలంగాణా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల సామర్థ్యపు కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పోరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. గత పాలకులు పేదల సొంతింటి నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిరక్ష్యం చేశారని, ధనార్జన కోసం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయంలోనే కూలిపోయిందని అన్నారు.గత పాలకులు చేసిన భారీ అప్పులు, కుదేలైన ఆర్థిక వ్యవస్థ ఉన్న సమయంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గంలో నేడు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి పోయినా రైతుల కోసం 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ఇచ్చామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పైలెట్ ప్రాజెక్టు కింద రైతులకు ఉపయోగ పడే విధంగా కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, తమ ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9,700 మెట్రిక్ టన్నుల సామర్థంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామన్నారు. సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేశామన్నారు. రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

## రాజధానిలో జిసిసి ప్రారంభం

## 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి, 3వేల మందికి కొత్తగా ఉద్యోగాలు

## ఐటి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు




బుధవారం హైదరాబాద్‌లో జరిగిన హెచ్‌సిఎ హెల్త్‌కేర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హెచ్‌సిఎ హెల్త్‌కేర్ సంస్థ గ్లోబల్ క్యాప బిలిటీ సెంటర్ (జిసిసి)ను మంత్రి రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. హెచ్‌సిఎ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని, ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయన్నారు. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తు న్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లుగా ఉందని ఈ సందర్భంగా మంత్రి వివరిం చారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా బయట భారత్‌లో తన మొట్టమొదటి జిసిసిని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు,

>>2



బెంగళూరులో రోడ్ల దుస్థితికి నిరసనగా బుధవారం గుంతలను పూడ్చుతున్న కర్ణాటక శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక

## మావోయిస్టులు లొంగుబాటు

>> చేసే కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతితో పార్టీలో నాయ కత్వ లేమి కనిపించింది. అనంతరం జరిగిన వివిద ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు మృతిచెందగా.. మరో సభ్యురాలు లొంగిపోయారు. పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేధాలతో సతమ తమవుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీకు మరో ఎదురుదెబ్బ తగి లింది. తాజాగా దంతెవాడ జిల్లాలో 71 మంది మావోయిస్టులు లొంగి పోయారు. ఈ లొంగుబాటు వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పీ.సుందర్‌రాజ్ వివరాలు వెల్లడించారు.ప్రభుత్వం చేపట్టిన లోన్‌వర్రాట్టు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న 71 మంది లొంగిపోయారని, వీరిలో 21 మంద మహిళలు ఉన్నట్లు ఆయన తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయంగా రూ.50వేల నగదును అందజేస్తామని, నైపుణ్య, అభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి అవకాశాలు వంటివి వీరికి లభిస్తాయని అన్నారు. నేటి వరకు ఈ కార్యక్రమం ద్వారా (లోన్‌వర్రాట్టు) ప్రచారం ద్వారా 1113మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 297 మందిపై రివార్డు కలిగి ఉన్నారని, దంతెవాడ జిల్లాలోనే గత 19 నెలల్లో 461 మంది నక్సలైట్లు లొంగిపోగా వీరిలో 129 మంది రివార్డు కలిగి ఉన్నారని అన్నారు. హింస, ఉగ్రవాదం వలన సాధించేది ఏమీ లేదని, అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మావోలందరూ తమ కుటుంబాలు, మరియు సమాజం కోసం హింసా మార్గాన్ని విడిచి శాంతి, అభివృద్ధి వైపు పయనించాలని అన్నారు. ఈ సమావేశంలో దంతెవాడ రేంజ్ డీఐజీ కమలోచన్ కశ్యప్, సీఆర్‌పీఎఫ్ డీఐజీ (ఆపరేషన్స్) రాకేష్‌చౌదరి, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్, సీఆర్పీఎఫ్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దీపావళి కానుక

>> అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్‌రాజ్‌గిర్‌తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోడీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 202425 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు.

## 'స్థానిక' సందడి షురూ

>> 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జివో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్లను బుధవారం హైకోర్టు కొట్టివేసింది. పత్రికల్లో ప్రచురితమైన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, ఆ మేరకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, పిటిషన్ వేయడానికి గల ఆధారాలేమిటని ప్రశ్నించింది. పిటిషనర్ అర్హతను కూడా ప్రశ్నించింది. కేవలం మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పేర్కొంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడంతో పాటు, అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్లు ఆరోపించారు. దీని ద్వారా ఎన్నికల ప్రక్రియను, స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వారు వాదించారు.

## వాయు 'గండం'

>> నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీరం ప్రాంతంలో ఈ నెల 27న తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 26 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. బుధవారం మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ జయశంకర్ భూపాలపల్లి ములుగు నల్గొండ సూర్యాపేట మహబూబాద్ వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలకు భారీ వర్షాలు కురిశాయి. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ వరంగల్ హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## గ్రూప్-1పై ఊరట

>> చేసుకోవచ్చని చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ పేర్కొంది. అయితే తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని, 8 నెలల్లో ప్రక్రియ పూర్తి చేయకపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేయాలంటూ టిజిపిఎస్‌సి దాఖలు చేసిన అప్పీలును హైకోర్టు ధర్మాసనం విచారించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2011లో గ్రూప్-1 పరీక్ష నిర్వహించారని, ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు,గందరగోళం నేపథ్యంలో 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు చేపడితే సింగిల్ బెంచ్ ప్రక్రియను రద్దు చేసిందని ఏజి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని, 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని ఆదేశించినట్లు కోర్టు దృష్టికి తెచ్చారు. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ జోక్యం చేసుకొని, పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలు ఉన్నాయా? మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్ లాంటివి ఏవైనా ఘటనలు చోటు చేసుకున్నాయా? అని అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించారు.అందుకు ఏజి బదులిస్తూ ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లోనూ తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని ఏజీ గుర్తు చేశారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, అందుకే ఆ రెండు కేంద్రాల్లో కేవలం మహిళలకు మాత్రమే పరీక్షా కేంద్రాలను కేటాయించామని కోర్టుకు తెలిపారు. ఆరు ఆరోపణల ఆధారంగా సింగిల్ బెంచ్ తీర్పును వెలువరించిందని ఏజీ తెలిపారు. అయితే వాటికి ఆధారాలు చూపించలేకపోయారని వాదించారు. రాజ్యాంగ సంస్థ అయిన టిజిపిఎస్‌సికి ప్రత్యేక రూల్స్ ఉంటాయని అడ్వకేట్ జనరల్ కోర్టుకి చెప్పారు. అందులో భాగంగానే నోటిఫికేషన్, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల వెల్లడి ఉంటుందని వాదించారు.కమిషన్ రూల్స్‌ను ఉల్లంఘించినట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అని సీజే ప్రశ్నించగా.. కమిషన్ ఎక్కడా రూల్స్‌ను ఉల్లంఘించలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.వాదనల అనంతరం సీజేతో కూడిన డివిజన్ బెంచ్.. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టేవిధించింది. తదుపరి విచారణను అక్టోబర్ 15కి వాయిదా వేసింది.

### తుది ఫలితాలు

>> 563 పోస్టులకు 562 మంది అభ్యర్థులను ఎంపికచేసిన జాబితాలను టిజిపిఎస్‌సి రాత్రి విడుదలచేసింది. కోర్టుకేసు కారణంగా ఒకే ఒక్కపోస్టును కమిషన్ పెండింగ్‌లోపెట్టింది. దీనితో కన్నీటి పర్యంతం అయిన అభ్యర్థులకు కొండంత స్థైర్యం వచ్చినట్లయింది.

## వారం - వర్జ్యం

25-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ ఉ.7.06
స్వాతి రా.7.09
వర్జ్యం : రా.1.27-3.15
దు.ఉ.10.00-10.48, 2)మ.2.50-3.38
శుభసమయం: ఉ.7.30-8.30, సా.6.45-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విదేశములకు సంబంధించిన యత్నములకు ఇతరుల పరపతిని నమ్ము కోవడం కన్నా స్వయం కృషి చేయడం ఉత్తమము.

**వృషభం:** జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయంసాధిస్తారు.

**మిథునం:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ధనలాభం.

**సింహం:** నూతన పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** క్రీడారంగం యందు ఆసక్తిని చూపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన ప్రయత్నలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాల కొనుగోలు చేస్తారు.

**మకరం:** మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**కుంభం:** పలుకుబడి ఉన్నవారితో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** దీర్ఘాలోచనల కన్న సమయ స్ఫూర్తితో వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వల్ల లాభపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ. 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ వాల్

### పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం

### వరంగల్ ఎన్ఐటి నిపుణులతో నాణ్యతా పరీక్షలు

### రెండు వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ

## పనులను మానిటరింగ్ చేస్తున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు24:** ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. ఈ పనుల ప్రగతిని రెగ్యులర్‌గా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మానిరింగ్ చేస్తున్నారు. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపుకి గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ.757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (క్యాచ్‌మెంట్ ఏరియా) నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగు కు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 1015 మీటర్ల ఎత్తున రిటైనింగ్ వాల్ తో పాటు, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ ఎన్ఐటి నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది.రిటైనింగ్ వాల్ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలం లో మల్లేమడుగు, దానవాయి గూడెం,బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లేఅవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లేఅవుట్ నందు 1,666 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రులు పేర్కొన్నారు.

## గంజాయిపై పోరాటానికి ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు!

### అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక దృష్టి సారించిన అధికార యంత్రాంగం

**హైదరాబాద్,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** ఎక్సైజ్‌శాఖ అధికారులు ఏన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఎన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన హైదరాబాద్‌కు గంజాయి సరఫరా ఏ మాత్రం తగ్గడం లేదనే విమర్శలు వస్తున్నాయి.దీంతో అధికారులు ఈ గంజాయి సరఫరాపై సమీక్షలు,సమావేశాలు నిర్వహిస్తున్నారు.మూడన్నర నెలల్లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్స్ మంచి ఫలితాలు ఇచ్చాయని,ఎక్సైజ్‌శాఖ సిబ్బంది బాగా పని చేస్తున్నారని ,మరింతగా పని చేసి తమ సత్తా నిరూపించుకోవడాని సిద్దంగా ఏక్సైజ్ అధికారులు ఉన్నారు.గతంలో పలుమార్లు అక్రమంగా గంజాయి సరపరా చేస్తున్నవారిపై ఎక్సైజ్‌అధికారులు దాడులు నిర్వహించగా వారిపై దాడులు జరిగాయి.ఈ నేపథ్యంలో గంజాయి సరఫరా దారులను కట్టడి చేయడంతో పాటు వారి నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఆయుధాలను ఉపయోగించా లని ఎక్సైజ్ శాఖ నిర్ణయించుకుంది.ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించి ప్రపోజల్స్‌ను ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు త్వరలోనే ఎక్సైజ్ శాఖ కానిస్టేబుళ్లకు ఆయుధాలు అందను న్నాయి. గంజాయి సరఫరా ముఖ్యంగా ఏవోబి( ఆంధ్రా ఒరిస్సా బోర్డర్) నుంచి వస్తున్నట్లు అధికారులు పలుసందర్భాల్లో తెలిపారు.ముఖ్యంగా ఒరిస్సా,భువనేశ్వర్,ఒరిస్సా నుంచే కాకుండా ఏపీలోతూర్పు,పశ్చిమ గోదావరి, విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి గంజాయి రవాణ అధిక మొత్తంలో జరుగుతోందని పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి.ఒరిస్సా లోని గంజాయి సాగు,అమ్మకం బడా వ్యాపారులతో సంబంధాలు.ఒరిస్సా నుంచి నేరుగా 25 కిలోల నుంచి 100 కేజీల వరకు గంజాయిని ధూల్పేటకు తెప్పించి స్థానిక వ్యాపారులకు అమ్మకాలు జరిపే లఖాన్ సింగ్ పై హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన పీడియాక్ట్ ఇంపోస్ చేశారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ కాసిం పిడి యాక్ట్ పెట్టాలని చేసిన సిఫార్సు మేరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది నెలల్లోనే లఖాన్ సింగ్ మూడుమార్లు 25కేజీల, 27,26 కేజీల గంజాయిలతో ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి బృందానికి పట్టుబడ్డాడు.మంగళహాట్ దూల్పేట్ నారాయణగూడతో పాటు మరో స్టేషన్లో పదికి పైగా పెద్ద మొత్తంలో గంజాయి పట్టుకున్న కేసులు నమోదయ్యాయి.దూల్పేట్ లో గంజాయి డాన్ అంగూర్ భాయ్ పై కూడా పీడీ యాక్ట్ పెట్టడంతో నిందితురాలు జైల్లో ఉన్నారు.కలెక్టర్ ఇచ్చినటు వంటి పీడీ యాక్ట్ ఉత్తర్వులను దూల్పేట్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మధుబాబు లఖాన్ సింగ్‌కు యాక్ట్ నోటీసులను అందించారు. ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం పట్టుకున్నారు.

ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళుతుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు.కార్లలో పైన చూస్తే..ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు.



పాట్నాలో బుధవారం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్, కర్ణాటక సిఎం సిద్దరామయ్య

## ఓటు చోరీ ఉద్యమంలో నైతిక విజయం సాధించాం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** ఓటుచోరి ఉద్యమంలో నైతిక విజయం కాంగ్రెస్ సాధించిందని దేశప్రజలు ప్రజాస్వామ్యంను అపహాస్యం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండేలా చైతన్యం కలిగిందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.పాట్నా సి.డబ్ల్యు.సి సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిసి లకు వాటా పోరాటంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమాలతో ప్రజల్లో అద్భుతమైన స్పందన వచ్చాయని చెప్పారు. ఓట్ చోరీ తోనే బిజెపి మూడో సారి గెలించిందని ప్రజలు నమ్ముతున్నారు.ఓట్ చోరీ, బిసి లకు వాటా ఉద్యమాలతో ప్రజల్లో కాంగ్రెస్ గ్రాఫ్ బాగా పెరిగిందని తెలిపారు.రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని చెప్పారు పకడ్బందీగా సాక్షాలతో రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ మీద,బిజెపి మీద వేసిన ఓట్ చోరీ బాంబులు బాగా పేలాయని తెలిపారు. బిజెపి అక్రమ మార్గంలో ఎన్నికల కమిషన్ అక్రమాలతోనే మూడో సారి గెలించిందని ప్రజలు నమ్ముతున్నారు.ప్రజా పోరాటం లో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ బీజేపీ పైన నైతిక విజయం సాధించారు.బిసి రిజర్వేషన్లు కోసం సమాజంలో ఎవరి వాటా ప్రకారం వాళ్లు లబ్ది పొందాలని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో అనేక సార్లు ప్రసంగించారు.

# 5 కోట్ల సంతకాలతో నిరసన

>> మహాఘట్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. ఓట్‌చోరిని నిస్సిగ్గుగా అమలుచేసిన ఎన్డీయే కుట్రపూరిత కార్యాచరణను ధైర్యంగా ఎదుర్కొన్న రాహుల్‌గాంధీని సమావేశంలో నేతలందరూ అభినందించినట్లు చెప్పారు. ఓట్‌చోరీకి నిరసనగా వచ్చేనెల 15వ తేదీనాటికి ఐదుకోట్ల సంతకాలసేకరణ జరిపి కాంగ్రెస్ నిరసనను ఎన్నికల సంఘానికి తెలియజేస్తామని సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. దేశంమొత్తం కాంగ్రెస్‌కేడర్ రాహుల్‌కు సెల్యూట్‌చేయాలని ఆయన అన్నారు. బిజెపి ఎన్నికకోసం తయారుచేసేందుకు సంధిస్తున్న అస్త్రం 'సర్' అని ఆయన అన్నారు. మోసపూరితంగా ఓట్లతొలగింపు, లేదా తమ వారిని చేర్పింపు వంటి వాటితో ఈ ప్రభుత్వానికి నైతిక, రాజకీయ చట్టబద్ధతలేదని సిడబ్ల్యుసి అభిప్రాయపడిందన్నారు. పేదలు, కార్మికులు, వెనుకబడిన తరగతులు,మైనార్టీలను బీహార్‌నుంచి తొలగించాలనిఎన్డీయేనిర్ణయించిందని, ఓటు హక్కు తొలగించడంవల్ల ఈవర్గాలుప్రభుత్వపరంగా వచ్చే ప్రయోజనాలు కూడా కోల్పోతారని గుర్తుంచుకోవాలని జైరామ్‌రమేష్ పిలుపునిచ్చారు. రానున్న కొద్దిరోజుల్లోనే రాహుల్ మరికొన్ని డైనమైట్‌లాంటి ప్రకటనలు ఇస్తారని, హైడ్రోజెన్, మినీ హైడ్రోజెన్; యురేనిం, ప్లుటోనియం బాంబులు కూడా పేలుస్తారని జైరామ్‌రమేష్ పేర్కొన్నారు,ఓటుహక్కుకు ఉన్న శక్తిని తెలుసుకోవాలని, ఓటు చోరీకి వ్యతిరేకంగా సమిష్టిపోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు మహాత్మాగాంధీ చంపారన్‌లో నీలిమందు తయారీ మొక్కల పెంపకంపై ఎలా పోరాడారో ఇపుడు ఓట్‌చోరీపైనా అలాగే పోరాటం చేయాలని రాహుల్‌గాంధీ సమావేశంలో పిలుపునిచ్చారు.ప్రధాని అనుసరిస్తున్న విదేశాంగవిధానంతో ప్రతిష్ట మంటకలుస్తున్నదని రాహుల్ ధ్వజమెత్తారు.

## ధరల పెంపునకు బ్రేక్

>> చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం అభ్యర్థన మేరకు ప్రత్యేక షోలతో పాటు వారం రోజుల పాటు టికెట్ ధరలను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీని ప్రకారం, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ. 100, మల్టీప్లెక్స్‌లలో రూ. 150 అదనంగా వసూలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. అలాగే ప్రత్యేక బెనిఫిట్ షోల టికెట్ ధరను రూ. 800 వరకు అమ్ముకోవచ్చని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. అయితే, ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వుల అమలును నిలిపివేసింది. తాజా ఆదేశాలతో 'ఓజీ' సినిమాను తెలంగాణ వ్యాప్తంగా సాధారణ టికెట్ ధరలతోనే ప్రదర్శించాల్సి ఉంటుంది. భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ సినిమాకు కోర్టు తీర్పు కొంత నిరాశ కలిగించే అంశంగా మారింది.

## బతుకమ్మ సంబురాలు

>> కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29 న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై నేడు సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంట లో నిర్వహించే బతుకమ్మ సంబరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్‌ఎంసీ కమీషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ కార్యక్రమం గిన్నెస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉందని, ఈ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు తో పాటు స్టేజి ఏర్పాట్లు, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ప్లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమీషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమీషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## హబ్‌గా హైదరాబాద్

>> అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్‌సిఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జిసిసి కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నది అన్నారు. ఐటి, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతుందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జిసిసిలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటి సలహాదారు సాయికృష్ణ, హెచ్‌సిఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్స్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో సిఐడి దాడులు

### 8మంది బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌ల గోల్ మాల్ వ్యవహారాలపై ఐదు నెలల విరామం తరువాత సిఐడి మరోసారి దాడులు చేబట్టింది. అప్పట్లో జరిగిన అసెంబ్లీ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి బెట్టింగ్ యాప్‌లపై సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీని తరువాత మార్చి 31వ తేదీన ఐజి రమేష్ రెడ్డి నేతృత్వంలో యాప్‌లపై విచారణ చేసేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. కాగా సిట్ మొదట్లో విచారణ వేగంగా చేపట్టి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చింది. అయితే దీని తరువాత ఐదు నెలలుగా విచారణ వేగంగా సాగలేదు. అయితే సిఐడి బాస్ చారు సిన్హా నేతృత్వంలో సిట్ తాజాగా బెట్టింగ్‌యాప్‌ల అక్రమాల నిగ్గుతేల్చేందుకు రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా తాజాగా గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో ఆరు చోట్ల సిఐడి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాజ్ 0077, ఫెయిర్‌ప్లే లైవ్, ఆంధ్ర 365, విజ్‌బుక్, తెలుగు 365, యెస్ 365 యాప్‌లకు సంబంధించి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన వారి వద్ద నుంచి కంప్యూటర్ల హార్డ్ డిస్క్‌లు, పెద్ద మొత్తంలో డాటా ఇతరత్రా సామాగ్రిని జప్తు చేశారు. కాగా యాప్‌లకు సంబంధించి అసలు నేరాళ్లు విదేశాల్లో ఉన్నట్లు నిర్ధారణ అవడంతో వారి కోసం గాలింపు చేబట్టామని సిఐడి చీఫ్ చారు సిన్హా తెలిపారు.

## ఇడి విచారణకు హాజరైన నటుడు సోనుసూద్

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌లపై విచారణ చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట బుధవారం సినీ నటుడు సోనుసూద్ హాజరయ్యారు. ఇదే కేసులో ఇప్పటికే క్రికెటర్లు యువరాజ్ సింగ్‌తో పాటు సురేష్ రైనా, శిఖర్ ధావన్, రాబిన్ ఉతప్ప, బెంగాల్ నటి టిఎంసి ఎంపి మిమి చక్రవర్తి, నటుడు అంకుష్ హాజరాలను ఢిల్లీ ఈడీ విభాగం బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నందుకు విచారించడం తెలిసిందే. వీరంతా 1బెట్ బెట్టింగ్ యాప్‌కు అంబాసిడర్లుగా వ్యవహరిస్తుండడం విదితమే. క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న సమయంలో పందాలు కాస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు గెలువచ్చని బెట్టింగ్ యాప్ నిర్వాహకులు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంతో యువత దీనిపట్ల బాగా ఆకర్షితమయ్యింది. ఈ కేసులో మంగళవారం యువరాజ్ సింగ్‌ను నాలుగు గంటల పాటు విచారించి ఆయన వాంగ్మూలం తీసుకోగా బుధవారం నటుడు సోను సూద్‌ను నాలుగు గంటలకు పైగా ఇడి అధికారులు విచారించారు. మనీలాండరింగ్ కోణంలో ఈ విచారణ జరిగినట్లు సమాచారం. కాగా రెండు నెలల క్రితం హైదరాబాద్ ఈడీ విభాగం నటులు రానా, మంచు లక్ష్మీ, విజయ్ దేవరకొండలను విచారించడం తెలిసిందే.

## అక్టోబర్ నుంచి పాట్నాకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,సెప్టెంబరు24, ప్రభాతవార్త:** ఇటీవల పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ నేపథ్యంలో కాజీపేట నుంచి చర్లపల్లి మీదుగా పాట్నాకు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు రైల్వేశాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అక్టోబర్ నుంచి జనవరి 28 తేదీ వరకు ప్రత్యేక రైళ్ల రాకపోకలు సాగిస్తాయని వివరించింది. పాట్నా నుంచి చర్లపల్లి మధ్య నడిచే 03253 నంబర్ గల రైలు అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రతి సోమ,బుధవారాల్లో ఉంటుంది. అదేవిధంగా చర్లపల్లి నుంచి పాట్నా మధ్య నడిచే 07255 నంబర్ గల రైలు అక్టోబర్ 3వ తేదీ నుంచి జనవరి 2 తేదీ వరకు ప్రతి బుధవారం ప్రయాణికులకు అందుబాటులో ఉండనుంది. చర్లపల్లి నుంచి పాట్నా మధ్య నడిచే 07256 నంబర్ మరో రైలు అక్టోబర్ 3 నుంచి వచ్చే ఏడాది జనవరి 2 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగించనుందని తెలిపింది. ప్రత్యేక రైళ్లు కాజీపేట,పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్షా, నాగ్‌పూర్, గోండియా, దుర్గ్, రాయ్‌పూర్, బిలాస్‌పూర్, రూర్కెలా, గూడ,రూర్కెలా,హతియా,రాంచీ,బొకారో స్టీల్ సిటీ, గోమోహ్, కొడెర్మా, గయా,జెహనాబాద్ స్టేషన్లలో ఆగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## న్యాయవాద దంపతుల హత్య కేసులో రెండవసారి సిబిఐ అధికారుల విచారణ



**మంథని, ప్రభాతవార్త:** సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతుల హత్య కేసులో బుధవారం రెండవసారి సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించారు. బుధవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి వచ్చిన సిబిఐ అధికారులు గుంజ పడుగు గ్రామానికి వెళ్లి న్యాయవాది వామన్ రావు తండ్రి కిషన్ రావు ను ఆదేవిధంగా తల్లితో పాటు సోదరుడు ఇంద్రశేఖర్ ను న్యాయవాద దంపతుల హత్య కేసు కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల వ్యవధిలోనే రెండవసారి సిబిఐ అధికారులు మంథని మండలంలో విచారణ చేపట్టడంతో ఈ కేసు వేగవంతంగా ముందుకు సాగుతుందని పలువురు భావిస్తున్నారు. దాదాపు రెండు గంటలపాటు సిబిఐ అధికారులు వామన్ రావు తల్లిదండ్రులను విచారించడం విశేషం.

## కుమార్తనే కిడ్నాప్ చేసిన తల్లిదండ్రులు



నర్సంపల్లిలో జరిగిన సంఘటన సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యాలు

**కీసర,సెప్టెంబరు24,ప్రభాతవార్త:** కని పెంచి పెద్ద చేసిన కన్న కూతురిని కిడ్నాప్ చేసిన సంఘటన బుధవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన జలగం ప్రవీణ్ (26),జలగం శ్వేత (23) గత 7 సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. కాగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా గత జూలై 11వ తేదిన నగరంలోని ఆర్య సమాజంలో వివాహం చేసుకున్నారు. అనంతరం సికింద్రాబాద్‌లో కాపురం పెట్టారు. ప్రేమ వివాహం చేసుకున్న తరువాత ప్రవీణ్ తన భార్యను బాగా చూసుకుంటున్నాడు. కాగా గత కొన్ని రోజులుగా తన తల్లి పద్మ ఆరోగ్యం బాగాలేక పోవడంతో నెల రోజుల క్రితం తన తల్లిని చూసుకోవడానికి నర్సంపల్లి గ్రామానికి ప్రవీణ్ తన భార్యతో వచ్చాడు. కాగా మంగళవారంరాత్రి తన మామ జలగం బాలనర్సింహ్మా కొంత మందితో ఇంటికొచ్చి తన భార్య నెను చితక బాదారు. వెంటనే ప్రవీణ్ తల్లితో సహ వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే స్పందించకపోవడంతో ఉదయాన్నే పెద్దమనిషి వాళ్లకు చెప్పి పంపించారు. చేసేది ఏమిలేక ప్రవీణ్ ఇంటికి వెళ్లి పోయాడు. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో జలగం బాల్‌నర్సింహ్మా అతని భార్య మహేశ్వరి, బావమరుదులు, కొంత మంది వ్యక్తులతో కలిసి ప్రవీణ్ ఇంటిపై దాడి చేసి వారి కళ్లలో కారంపొడి చల్లి తన భార్య శ్వేతను నోట్లో గుడ్డలు కుక్కి విచక్షణ రహితంగా కర్రలతో కొట్టి ఎవరు వచ్చిన వారిని కూడా కొట్టి తన భార్యను కారులో కిడ్నాప్ చేశారని ప్రవీణ్ తెలిపారు. గత కొంత కాలంగా నాకు బెదిరింపు ఫోన్ కాల్స్ చేశారని ప్రవీణ్ తెలిపారు.

**పోలీసుల నిర్లక్ష్యమే కారణమా?:** నర్సంపల్లిలో జరిగిన కిడ్నాప్ సంఘటన బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోక పోవడమే వల్లనే ఇలా జరిగిందని గ్రామస్థులు, బంధువులు ఆరోపించారు.

**సిఐ అంజనేయులు వివరణ:** నర్సంపల్లిలో బుధవారం జరిగిన సంఘటన విషయమై 'ప్రభాతవార్త' కీసర సిఐ ఆంజనేయులును వివరణ కోసం ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజల్లో ఎండగట్టండి

### నూతన రాష్ట్రపధాధికారుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ, మండల, జిల్లా స్థాయిల్లో ఈ కార్యక్రమాలను బిజెపి విస్తృతంగా చేపట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు నూతనంగా నియమించబడిన పధాధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన రాష్ట్ర పదాధికారులతో సమావేశం జరిగింది. కొత్తగా నియామకమైన ఆఫీస్ బేరర్స్‌తో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తొలిసారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావుతో పాటు రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎం ఈలు ఇలా అనేక వర్గాలకు లబ్ధి కలిగేలా జిఎస్‌టిని తగ్గిస్తూ చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, తగ్గించిన జిఎస్‌టి సైతం అమలులోకి రావడం జరిగిందన్నారు. దీనిపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా, అసెంబ్లీ స్థాయిల్లో వినియోగదారులను కలిసి వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా స్వదేశీ ఉద్యమంలో భాగంగా అన్ని జిల్లాల్లో, అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించారు. ముఖ్యంగా సెప్టెంబరు 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ జీవన ప్రయాణంపై ప్రత్యేకంగా మేరా దేశ్ పహలే కల్చరల్ కార్యక్రమం హైటెక్ సిటీలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో మేరా దేశ్ పహలే కల్చరల్ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు.

దాదాపు 10 వేల మంది పాల్గొనే విధంగా కార్యక్రమం రూపొందించబడిందన్నారు. అదేవిధంగా రాబోయే జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ పై సైతం ఈ సమావేశంలో చర్చించినట్లు, ఈ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజాసమస్యల పరిష్కారంలో, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్య వైఖరిని ఎండగట్టేలా చేపట్టాల్సిన పోరాట కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు చేసిన మోసాలను వివరించి ప్రజల్లో చైతన్యం కల్పించేలా అవగాహన కార్యక్రమాలను జిల్లాలు, అసెంబ్లీ నియోజక వర్గాల స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. సమావేశం వివరాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు మీడియాకు వివరించారు. ఈ మీడియా కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్‌లు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులతో అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్

### 26 వరకు 163 గ్రామాల్లో పర్యటన, 27న 8 జిల్లా కలెక్టరేట్ల ముట్టడి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




**హైదరాబాద్,ప్రభాతవార్త,సెప్టెంబరు 24:** రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) కోసం భూమిని కోల్పోయిన రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కోవాలని ప్రభుత్వం చూస్తోందని భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాన్ వెస్లీ తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జి నాగయ్య, బండారు రవికుమార్‌తో కలిసి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంబి భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ఇప్పటికి రెండుసార్లు మార్చారని ఇప్పుడు మరోసారి మార్చినప్పటికీ ఇప్పటికీ కూడా ప్రభుత్వం నుంచి దీనిపై స్పష్టమైన వివరణ లేదని జాన్ వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. భూసేకరణలో చిన్న చిన్న రైతుల నుంచే భూమిని సేకరిస్తున్నారని బడా వ్యక్తుల నుంచి పలుకుబడి ఉన్న వారి భూమిని తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి కోసం రైతుల భూములను తీసుకునే సమయంలో గ్రామసభలను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అటువంటి సభలను నిర్వహించకుండానే బలవంతంగా రైతుల నుంచి భూములను లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డుతోపాటు,రింగ్ రైల్ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఎన్ని ఎకరాలను సేకరించాలని నిర్ణయించిందో ఇప్పటి వరకు స్పష్టం చేయలేదన్నారు. అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం 201 కిలోమీటర్లు అని చెబుతుండగా.. 40వేల నుంచి 45వేల ఎకరాలను సేకరిస్తున్నట్టు పత్రికల్లో వార్తలొస్తున్నాయన్నారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. రైతుల నుంచి సేకరించే భూములకు మార్కెట్ రేటుకి అదనంగా 3 రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి భూమికి భూమిని ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్ఆర్ఆర్, రింగ్ రైల్ ప్రాజెక్టుల మూలంగా భూమిని నష్టపోయే నిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. భూమిని కోల్పోతున్న యాదాద్రి భువనగిరి, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ 8 జిల్లాల్లోని 163 గ్రామాల్లో ఈ నెల 26లోపు పర్యటనలు చేపట్టనున్నట్టు తెలిపారు. 27న కలెక్టరేట్ ముట్టడి చేపడతామని తెలిపారు. అక్టోబర్ 5లోపుగా ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చి, భూనిర్వాసితులను ఆదుకోకుంటే.. అక్టోబర్ 5న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని.. అవసరమైతే ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి వెనుకాడబోమని జాన్ వెస్లీ హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా గాజులరామారంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి కరెంట్ కట్ చేసి ఇతర సౌకర్యాలను తొలగించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే వారికి అక్కడే వారికి ఇళ్లనిర్మాణం చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పాలస్తీనాపై అమెరికా సహకారంతో ఇజ్రాయిల్ దాడి చేస్తుందని దీనిని ప్రపంచ వ్యాప్తంగా 145 దేశాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. పాలస్తీనాకి సంఘీభావంగా అక్టోబర్‌లో కలిసొచ్చే వామపక్ష పార్టీలతోపాటు, సంఘాలతో కలిసి హైదరాబాద్‌లో భారీ ప్రదర్శన చేపట్టాలని నిర్ణయించినట్టు జాన్ వెస్లీ తెలిపారు.

# ఎన్నికల వేళ బీహార్‌కు ప్రధాని మోడీ వరాలు



**రూ.6వేల కోట్ల రైల్వే రహదారి అభివృద్ధి**
**నౌకానిర్మాణం, సముద్రరంగ పునరుజ్జీవనంకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజికి గ్రీన్‌సిగ్నల్**
**శాస్త్రపారిశ్రామిక పరిశోధన మానవనరులకు రూ.22,277.40కోట్ల పథకానికి పచ్చజెండా**
**కేంద్ర, రాష్ట్ర వైద్యకళాశాలల్లో 5023 అదనపుసీట్లకు మోడీ కేబినెట్ ఆమోదం**
**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌కు ప్రధాని మోడీ మళ్లీ వరాలు కురిపించారు. బుధవారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు రూ.6 వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ వివరాలను, రైల్వే,సమాచార మంత్రి మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రైల్వేకు సంబంధించి బీహార్‌లో రూ.2,192 కోట్లతో భక్తియార్‌పూర్ రాజ్‌గిర్‌తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్ అరెరాజ్ బెతియా మధ్య రూ.3,822 కోట్లతో 78.9 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నాబెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని పేర్కొంది. వీటితోపాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈపథకంలో 24,736 కోట్లరూపాయల కార్పస్‌తోనౌకా నిర్మాణానికి ఆర్థికసాయం అందించేపథకం 2036 మార్చి 31వరకూ పొడిగించాలని, అంతేకాకుండా 20వేల కోట్లతో మారిటైమ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు కూడా ఆమోదం తెలిపింది. దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని 4.5 మిలియన్ టన్నులకు విస్తరించేలక్ష్యంతో రూ.19,989 కోట్ల వ్యయంతో నౌకా నిర్మాణ అభివృద్ధి పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5 వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ రెండు పథకాలకు సంబంధించి మొత్తం 15,034.50 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. ఈ మొత్తంలోకేంద్రం 10,303.20 కోట్లు భరిస్తుండగా రాష్ట్రాల వాటా 4731.30 కోట్లుగా ఉంది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. అదేవిధంగాశాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం, శాస్త్రపారిశ్రామిక పరిశోధన మండలి పరిధిలో సామర్థ్యం అభివృద్ధి,మానవవనరుల అభివృద్ధిపథకానికి ప్రధానిమోడీ కేబినెట్ 22,277.397 కోట్ల నిధులకు ఆమోదం తెలిపారు. 2021-2025-26 వరకూ ఈ పథకం వ్యయం 2277.40 కోట్ల వ్యయం కాగలదని అంచనా. దేశంలో ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు రూ.1500 కోట్లప్రోత్సాహక పథకానికి కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధాన ఖనిజాల వెలికితీతకోసం బ్యాటరీ వ్యర్థాలు, ఇ-వ్యర్థాల రీసైకిల్ సామర్థ్యం వృద్ధికి ఈప్రోత్సాహకాలు అమలుచేస్తుంది. 2025-26 నుంచి 2030-31వరకూ ఆరేళ్లపాటు ఈ ప్రోత్సాహక పథకం అమలవుతుంది. 40 కిలోటన్నుల ఖనిజవనరుల వార్షిక ఉత్పత్తిని సాధించడం, 270 కిలో టన్నుల వార్షి రీసైక్లింగ్ సామర్థ్యం పెంచడం ఇందుకు మూలకారణంగా చెపుతున్నారు. దీనివల్ల 8 వేలకోట్ల పెట్టుబడులు రావడంతోపాటు సుమారు 70వేలమందికిపైగా ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా రైల్వే ఉద్యోగులకు 78 రోజుల పనితీరు ఆధారిత బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద మొత్తం 10.91వేల 146 మంది రైల్వే ఉద్యోగులకు 1865.68 కోట్ల చెల్లింపునకు మోడీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి ఉద్యోగికి 78 రోజుల వేతనానికి సమానమైన పిఎల్‌బి కింద చెల్లించే గరిష్టమొత్తం 17,951 రూపాయలుగా ఉంటుంది. ట్రాక్ మెయింటెనర్లు, లోకోపైలట్లు, రైలు గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు సాంకేతిక నిపుణులు, సహాయకులు, పాయింట్స్ మన్, మినిస్టీరియల్‌సిబ్బంది ఇతరగ్రూప్ సి సిబ్బంది వంటి వివిధ కేటగిరీల్లోని రైల్వేసిబ్బందికి చెల్లిస్తారు. రైల్వేలు రికార్డుస్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును లోడ్‌చేయ దంతోపాటు 730 కోట్ల ప్రయాణీకులను వారివారి గమ్యస్థానాలకు చేర్చినటు రైల్వేలు వెల్లడించాయి.

## డల్లాస్ ఇమ్మిగ్రేషన్ సెంటర్ వద్ద కాల్పులు: ఐసిఇ కేంద్రంలో ముగ్గురు మృతి

**డల్లాస్,(యుఎస్), సెప్టెంబరు 24:** అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్‌కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రంపై ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో ఐసిఇకి చెందిన ముగ్గురు సిబ్బంది చనిపోగా కాల్పులు జరిపిన దుండగుడు కూడా చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. ఐసిఇ తాత్కాలిక డైరెక్టర్ టాడ్ లియాన్స్ మాట్లాడుతూ సిఎన్ఎన్‌తో బుధవారం ఇంటర్వ్యూ జరుగుతుండగానే కాల్పులుజరిగాయన్నారు. కాల్పుల్లో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించామని, మూడో వ్యక్తి చనిపోయినట్లు తెలిపారు. పార్క్‌ల్యాండ్ ఆసుపత్రికి ఇద్దరు రోగులను తరలించారు. ఐసిఇ కేంద్రం సమీపంలోని భవనంపైనుంచి గుర్తుతెలీని వ్యక్తి ఒకరు హఠాత్తుగా కాల్పులుప్రారంభించారని దర్యాప్తు అధికారులు తెలిపారు. హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టినోయెమ్ మాట్లాడుతూ సమగ్ర వివరాలు కోరామని ఏజెన్సీ వివరాల ప్రకారం ఎక్కువమందికి గాయాలు అయ్యాయని ఐసిఇ క్షేత్రస్థాయి కార్యాలయంవదనదనే ఈ సంఘటన జరిగిందని అన్నారు.

కాల్పులకు గల అసలు కారణం ఏమిటన్నది తెలియరాలేదు. కాగా ఈ దాడిలో టెక్సాస్ ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ కేంద్రంలోని పోలీస్ అధికారికి మెడభాగంలో గాయాలు కావడంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించామన్నారు. ఆగంతకులు ఒకరికంటే ఎక్కువమంది ఉన్నట్లు అనుమానిస్తున్నారు. నల్లటి మిలిటరీ స్థాయి దుస్తులు ధరించి వచ్చిన వీరు ఫ్రైరేలాండ్ డిటెన్షన్‌సెంటర్ బయటినుంచి కాల్పులు జరిపారన్నారు. అస్సాల్ట్ రైఫిల్‌తో ఉన్న ఒక ఆగంతకుడు డజన్లకొద్దీరౌండ్లు కాల్పులు జరిపాడని వెనువెంటనే స్పందించిన అధికారులు ఎదురు కాల్పులు జరపడంతో ఆతడు చనిపోయాడు. ఆతనికారులో బ్యాక్‌ప్యాక్‌నుంచి ఆయుధాలు, ఆయుధసామగ్రిని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చడంలో బిజెపి విఫలం

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



**హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత మోహన్ అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 11 సంవత్సరాల క్రితం నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి ఇంటికి 15 లక్షల రూపాయలు ఇస్తానని, అలాగే సంవత్సరానికి రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని అధికారంలో వచ్చే 11 సంవత్సరాలు గడుస్తున్న ఆహామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. భారతదేశంలో బ్యాంకులను ఇందిరా గాంధీ జాతీయం చేస్తే, మోడీ ప్రభుత్వం రైతులకు, నిరుపేదలకు రుణమాఫీ చేయకుండా దేశంలో ఉన్న కోటీశ్వరులకు రుణమాఫీ చేసిందని విమర్శించారు. రుణమాఫీ పొందిన వారిలో గుజరాత్ కు సంబంధించిన మార్వాడిలే ఎక్కువమంది ఉన్నారని అన్నారు. బ్యాంకు రుణాల మాఫీలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. ఈ శతాబ్ది కాలంలో ఇదే అతి పెద్ద స్కామ్ అని తెలిపారు. రష్యా పెట్రోల్ ముడి చెరుకును 30 రూపాయలకే ఇస్తుంటే మోడీ తన స్నేహితులకు సహాయం చేస్తూ వేలకోట్ల రూపాయలను సంపాదించుకుంటున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగులు ఎంతో నిరాశతో ఉన్నారని, నిరుపేదలు ఆకలితో అలమటిస్తున్నారని, భారతదేశం చాలా కష్టా ల్లో ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మన్మోహన్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల వలన భారతదేశ ప్రగతి పథంలో నడుస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఏపీలో 35 వేల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేస్తే వాటిని కూటమి ప్రభుత్వం మోసేస్తుందని అన్నారు. ఎరువుల దిగుమతులలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో యూరియా కొరతకు, రైతుల కష్టాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# బనకచర్ల గోదావరి నీటిలో వాటా కోరుతున్న కర్ణాటక

### కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖరాసిన కర్ణాటక

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 423 టిఎంసిల గోదావరి జలాలు కృష్ణాబేసిన్‌కు తరలించుకోవడానికి ప్రీ ఫీజుబిలిటి రిపోర్టు రూపొందించడంతో కర్నాటక కృష్ణాజలాలలో అదనంగా 112 టిఎంసిలు నీరు కేటాయించాలని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం నుంచి 80టిఎంసిలు కృష్ణానది పరివాహక ప్రాంతంకు తరలించేందుకు ఆమోదం పొందడంతో కర్నాటక ఇప్పటికే కృష్ణాబేసిన్‌లో 21 టిఎంసిలు అదనంగా నీటి వాటా పొందేందుకు అనుమతి పొందడంతోపాటు నీటిని ఉపయోగించుకొంటున్నదని కర్నాట నీటి వనరుల శాఖ అదనపు చీఫ్ సెక్రటరీ గౌరవ్‌గుప్తా కేంద్రజలశక్తికి రాసిన లేఖలో తెలిపింది. 1978 ఆగస్టు 4నజరిగిన గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అంతరాష్ట్ర ఒప్పంద ప్రకారం ప్రస్తుతం పోలవరం నుంచి అదనంగా పొందుతున్న 100 టిఎంసి నీటి కృష్ణాబెసిన్‌కు పొందుతున్న దృష్ణా26.25 టిఎంసిల కృష్ణానీటి వినియోగం ప్రారంభించబోతుందని లేఖలో గౌరవ్‌గుప్తా పేర్కొన్నారు. అంతే కాదు గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 115 రోజులలో రోజుకు రెండు టిఎంసిల చొప్పన గరిష్ఠంగా 243టిఎంసిలకు మించకుండా ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజ్‌బిలిటి రిపోర్టు నివేదించడంతో అదనంగా కృష్ణాకు 64.7టిఎంసి కృషాజలాలు వినియోగంకు కర్నాటకు ఎప్పుడు అనుమతి ఇస్తారో తేదిని తెలియజేయాలని కర్నాట అభ్యర్థించింది. 2000మే 31కి ముందు ఉన్న నిబంధనను కెడబ్ల్యుడిటి-2 సవరించని కారణంగా "కెడబ్ల్యుడిటి-1 అవార్డు క్లాజ్(14)(బి) ప్రకారం ఏదైనా ఇతర నదిజలాలు మళ్ళింపు కారణంగా పెరిగిన మొత్తంలో కొంత వాటా కృష్ణాబేసిన్‌లోని ఇతరరాష్ట్రాలకు ఆనీటిని దామాషా పద్దతిలో పంచాల్సిన అవసరం ఉంటుంది. పోలవరం బనకచర్ల ప్రీ ఫీజిబులిటి రిపోర్టు ప్రకారం గోదావరి నీటిని 7.5కిమి కాలువతో ప్రకాశం బ్యారేజిలో తరలిస్తారు అక్కడ నుంచి అనేక వద్దతులతో వాటర్ లిఫ్ట్ చేసి బొల్లపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. బొల్లపల్లి రిజర్వాయర్ కీలకంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు కారణంగా కొత్తగా మూడులక్షల హెక్టార్లు ఆయకట్టుగా మారుతోంది. 9.14హెక్టార్లు నీటి స్థిరీకరణ పొందుతుంది. 20టిఎంసిలు 80లక్షలకు మందికి తాగునీటి వసతితోపాటు 20టిఎంసిలు పారిశ్రామిక అవసరాలు నీటిని ఉపయోగిస్తారు. కర్నాటక పోలవరం నుంచి గోదావరి నీటి తరలింపుపై తనకు అభ్యంతరం ఏమీ లేదని కానీ తన వాటాను తనకు కేటాయించాలని మాత్రం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖను డిమాండ్ చేస్తోంది.

## శ్రీవారికి బంగారు యజ్ఞోపవీతం విరాళం



**తిరుమల, సెప్టెంబర్ 24 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలేశునికి 3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను బుధవారం సాయంత్రం దాత అందజేశారు. విశాఖపట్నంకు చెం దిన హిందుస్థాన్ ఎంట ర్ప్రైజ్ ఎండి పువ్వాడ మస్తాన్ రావు, కుంకుమ రేఖ దంపతులు 3.860 కిలోల బరువు గల వజ్రాలు పొదిగిన స్వర్ణ యజ్ఞోపవీతాన్ని రంగనాయ కుల మండపంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కు అందజేశారు. దాతలను అభినందించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేసిన చైర్మన్ బిఆర్‌నాయుడు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, FIRST FLOOR, ABIDS, HYDERABAD**
**O.A No. 542 of 2025**

Between:
Indusind Bank Limited .......APPLICANT
AND
Mis.Vaishali Enterprises .......DEFENDANTS
And others

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To
**1.M/s. Vaishali Enterprises** Rep by its Prop. Mr. Chityala Ramulu At: Shop No.8-5-290, Opp: City Cafe Hotel Old Bowenpally, Secunderabad-500011
**2.Mr. Chityala Ramulu** S/o Raja Reddy Aged Major, Occ: Business R/o Flat No.201, 2nd Floor, Sri Venkateswara Towers Sri Chaitanya Academy, Sy.Nos.48/1, 2 &4 Bahadurguda Village, Saroornagar Mandal Under GHMC L.B.Nagar, Ranga Reddy-500035
**Also at:** Plot No.148/P, Jayabheri Park Komaplly, Secunderabad-500 100
**Also at:** Flat No.101, 1st Floor, Sai Nilayam Opp: Game Theory, Beside Alef Musicals Church Lane, Jayabheri Park, Kompally Secunderabad-500 100
**3.Mrs. Chityala Padma** W/o Sri Chityala Ramulu Aged Major, Occ: Business R/o Flat No.203, Celebrity Homes Godavari Homes, Jeedimetla, Suchitra Hyderabad-500055
**Also at:** Flat No.101, 1st Floor, Sai Nilayam Opp: Game Theory, Beside Alef Musicals Church Lane, Jayabheri Park, Kompally Secunderabad-500 100 ...... **DEFENDANTS**

Please take summons in the above OA No.542 of 2025 filed by **M/s. INDUSIND Bank Limited** before the DRT-II Hyderabad for recovery of Rs/- of **Rs.2,63,21,668.00 (Rupees Two Crore Sixty Three Lakhs Twentyone Thousand Sixhundred And Sixty Eight Only)** against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in **"VARTHA" Telug Daily News paper and Posted the same on 06.10.2025** In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
i)To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the original Application.
iii)You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets
You are hereby required to show cause on 06.10.2025 at 10.30 am at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence. Given under my hand and seal of the Tribunal on this day of the 22" day of September, 2025.

//By Order of the Tribunal//


**REGISTRAR**
**Debt Recovery Tribunal-II**
**Hyderabad.**

పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.


-ఆస్కార్ వైల్డ్

# పనిగంటలు ఎన్ని?

దేశ కాల మాన పరిస్థితులను బట్టి శ్రామికశక్తి, ఉత్పాదకతల బేరీజులో మానవ వనరుల వినియోగానికి విలువకట్టే దిశగా ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయి. ఇప్పటికే కంప్యూటర్ సంస్థల్లో పని గంటల విషయమై చర్చ బయలుదేరింది. చికాగో నగరంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన కార్మిక శ్రామిక వర్గం 8 గంటల పనికాలాన్ని సాధించుకోవడానికి ఎన్నో ఆపసోపాలు పడింది. కార్మికులు పని యంత్రాలుగా నిరంతరం పనిచేసే ప్రదేశాలకే అంకితమైపోవాలన్న భావన నుండి బయటపడి ఎన్నో వెసులుబాట్లు సాధించుకున్నాయన్న తరుణంలో పని గంటల పెంపు ఆలోచన సమయోచితం కాదేమో!కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన రెండింటికీ ఒకదానికొకటి ముడిపడి ఉన్న తరుణంలో కొత్త నిర్ణయాలు వారిని ఏవిధంగా ఇబ్బంది పెడతాయో కాలక్రమేణా తెలిసి రాగలవు. కొన్ని నెలల క్రితం వారానికి 90 పనిగంటలు అవసరమంటూ ఎల్ అండ్‌టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యల నంతరం ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందన వచ్చింది. ఆ పిమ్మటే పని గంటల విషయమై ముందడుగులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు, ఫ్యాక్టరీలు ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగాల పనివేళలకు సంబంధించి ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు ప్రతిపాదించి బిల్లు చేసింది. రోజువారీ పని గంటలను పెంచింది. మహిళలకు రాత్రిపూట పనిని నిర్దేశించింది. వారికి రాత్రి షిఫ్టులను అనుమతిస్తూ ఎపి దుకాణాల సంస్థల సవరణ బిల్లు-2025, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లులను శాసనసభ ఆమోదించింది కూడా. కొత్త నిబంధనల ప్రకారం దుకాణాలు, ఇతరసంస్థలో రోజువారీ పనిగంటలను 8గంటల నుంచి 10 గంటలకు, ఫ్యాక్టరీల్లో 9 గంటల నుంచి 10 గంటలకు పని సమయాన్ని పెంచారు. కాగా వారానికి మొత్తం పని గంటల పరిమితిని యధాతథంగా 48 గంటలకే పరిమితం చేశారు. దాంతో గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్ టైమ్ పరిమితిని తాజా 144 గంటలకు మార్చారు. కొత్త సవరణలో భాగంగా మహిళలు రాత్రిపూట షిఫ్టులపైఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమకు సమ్మతమైతే రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు షిఫ్ట్ టైమింగ్స్‌ను ఎంచుకోవచ్చు. ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగాలకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విరామంలో కలుపుకొని ఆ పని వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్నచిన్న వ్యాపార సముదాయాలకు కొన్ని నిబంధనల్లో మినహాయింపులున్నాయి. ఇన్ని సడలింపులు, మినహాయింపులు కల్పించే ప్రభుత్వాలు మహిళల విషయంలో పూర్తి భద్రతతోపాటు ఇంటి నుంచి కార్యాలయానికి, కార్యాలయం నుంచి ఇంటికిచేర్చే విషయంలో సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకే ఇస్తూ చట్టం చేసింది. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాల విషయంలో నిర్దిష్ట ప్రమాణాలు, జాగ్రత్తలు పాటించాలని లేకుంటే తీవ్రస్థాయిలో క్రమశిక్షణ చర్యలు పాటించాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఇంతవరకు ఎన్నో ఫ్యాక్టరీల్లో జరిగిన అనేకానేక ప్రమాదాల విషయంలో కనీసం భద్రత ప్రమాణాలు పాటించే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించి ప్రజల నుంచి విమర్శలనెదుర్కొన్నాయి. రాత్రి షిఫ్టుల్లో పనిచేసే మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఆఫీసు నుంచి ఇంటికి చేరే సమయంలో అగచాట్లకు గురైన సందర్భాలు నమోదై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీలు, తదితర సంస్థల నుంచి ఇంటికి వెళ్లే మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రభుత్వ అజమాయిషీ కూడా ఉండాలి. పనిగంటలు పెరిగితే ఉత్పాదకత పెరుగుతుందన్న ఆలోచన సరికాదనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. వారంలో మరో రోజుకి కాస్త ఉపశమనం లభిస్తే లభించవచ్చుగాక, కానీ ఒకేసారి నిరంతరాయంగా పదిగంటల పని అనగానే శారీరక బడలికతో అనారోగ్యం పాలయ్యే పరిస్థితి తలెత్తుతుంది. కార్మిక చట్టాలలో వికాస నినాదంతో తెచ్చిన ఇలాంటి మార్పులు శ్రామిక కార్మికులకు ఏవిధంగా అనువుగా ఉంటుయన్నది ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్నే. అనుభవ పూర్వకంగా ఎలాంటి సమస్యలు, తలెత్తుతాయనే విశ్లేషణలో, అవి మేధో సమస్యలు కానీ, శారీరక ఆరోగ్య సమస్యలుకానీ ముందు ముందు కానీ తెలియదు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లోనే కాక బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ పని గంటల పెంపుసమయం కొనసాగుతూనే ఉంది. వారానికి 48గంటల పని సూచిస్తూనే రోజుకి 8గంటల పనిని 10 గంటలకు పెంచడం కార్మికలోకం ఏమంత సంతృప్తిగా లేదు. ఇలాంటి ప్రతిపాదనలు ఇప్పటికిప్పుడు పుట్టినవి కాకపోయినా శ్రామికలోకానికి ఏమాత్రం ఇబ్బంది కలిగించని రీతిలో ఉండడం అవసరం. పనిగంటలు పెరిగితేనే దేశాభివృద్ధి చెందుతున్న వాదన సంగతి ఏమోకానీ కార్మికలోకం ఆగ్రహించింది. పనిదినాలు, సెలవులు, కార్మిక చట్టాలపై విస్తృత స్థాయిలో చర్చసాగాలి. హేతుబద్ధమైన కొత్త భాష్యాలు, వాటికనుగుణంగా ఆచరణయోగ్యమైన పనితీరు కనబరచే శ్రామికవర్గాన్ని తయారు చేసుకోవడం ప్రభుత్వ నిర్ణయాల మీదఆధారపడి ఉంది. కార్పొరేట్ రంగంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల పనిగంటలు, పనితీరుపైకూడా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కోవిడ్ తర్వాత మానవ వనరుల పనితీరు, ఆలోచనల్లో ఎంతో విభిన్నమైన వ్యత్యాసం కనబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక చట్టాలు శ్రామిక వర్గాలకు అనువుగా తీర్చిదిద్దడం అవసరం.


తోటి వారికి మీ వల్ల సాధ్యమైనంత హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్లు చూసుకోవడమే సరైన ప్రవర్తన.

హెచ్. లాంగ్‌ఫెలో


ఆలోచించినదంతా మాట్లాడకు. ఆలోచనలు మాత్రమే నీవి. అవి బయటకు వెళితే మాత్రం నీవి కావు.

బెర్నార్డ్ షా

# ఎత్తుకు పైఎత్తులతో నేతల ఎదురీత

**ఎన్డీయే, మహాగట్ బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది.ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్వీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమైనవి. వాగ్ధాటిలో, ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమా నులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్విపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.**


పతకమూరు దామోదర్ ప్రసాద్

యుపి తర్వాత 13.1కోట్ల జనాభాతో రెండో పెద్ద హిందీ రాష్ట్రంబీహార్ 18వ శాసనసభకు త్వరలో జరుగనున్న ఎన్నికలలో గెలవడానికి మోడీ, నితీష్ కుమార్‌ల నేతృత్వంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి, కాంగ్రెస్ అధినేత రాహుల్, మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ రెండో కుమారుడు ఆర్జెడి అధిపతి తేజస్వి యాదవ్‌ల నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమి మహాగట్ బంధన్ నువ్వా..నేనా అనేరీతిలో తలపడుతున్నాయి. సామాజిక న్యాయం, కులఅస్తిత్వాల ప్రభావం అధికంగా ఉన్న బీహార్, తమిళనాడుల పరిస్థితిని గమనంలోకి తీసుకుని ఇన్నాళ్లు వ్యతిరేకిస్తూ వచ్చిన కులగణనకు ప్రధాని మోడీ ఆమోదం తెలపడం అధికార కూటమికి అనుకూలం కాగలదని భావిస్తున్నారు. సుపరిపాలనాదక్షుడిగా పేరు గాంచిన సోషలిస్టు నితీష్ కుమార్ 2సార్లు కూటములు మార్చినా,10 నెలల పాటు మహా దళిత నేత జితన్ రామ్ మాంజికి సీఎం పదవి అప్పగించడం పోను గత20 ఏళ్లగా ముఖ్యమంత్రిగా కొనసాగుతూనే వున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే 6సార్లు బీహార్లో పర్యటించి నితీష్‌తో కలిసి ఎన్నోఅభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రకటించి, కొన్నిప్రారంభించి బీహారీలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కాగా ఎన్నికల సంఘం అధికార కూటమికి లబ్ధి కలిగేలా ఓటర్ల జాబితా నుండిఅర్హులైన లక్షలాదిమందిని తొలగిస్తూ ఉందని ఆరోపిస్తూ తేజస్వి యాదవ్‌తో కలిసి రాహుల్ జరిపిన ఓటు చోరీ వ్యతిరేక యాత్రకు ప్రజలు తండోపతండాలుగా హాజరుకావడం విశేషం. అయితే కాంగ్రెస్ అక్రమ వలసదార్లను దేశంలో తిష్ట వేసి మన వనరులు కబళించేలా ప్రోత్సహిస్తోందని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ధ్వజమెత్తుతుండగాగత11 ఏళ్లగా కేంద్రంలో అధికారంలో ఉన్నా అసమర్థ బిజెపి సర్కార్ అక్రమ వలసలు నిరోధించలేకపోయిందని కాంగ్రెస్, ఆర్జేడీ ఎదురు దాడిచేస్తున్నాయి. మహాగట్బంధన్ గెలిస్తే మళ్లీ లాలూ కాలం నాటి ఆటవిక పాలన వస్తుందని అధికార కూటమి హెచ్చరిస్తుండగా రెండింజన్‌ల పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, నిరుద్యోగం పెరిగి బిహారీల వలసలు,ద్రవ్యోల్బణంతో ధరలుపెరిగి శాంతిభద్రతలు క్షీణించి మహిళలు భీతిల్లున్నారని ప్రతిపక్ష కూటమి ఆరోపిస్తోంది. 2020 శాసనసభ ఎన్నికలు కూడా 2 కూటముల మధ్య హోరాహోరీగా జరిగి చెరి 37శాతం ఓట్లు సాధించాయి. మజ్లీస్ పార్టీ పోటీకి దిగి ఉత్తరబీహార్లో 5సీట్లు గెలవడంతో మైనారిటీ ఓట్లు తగ్గి గట్బంధన్ అధికారానికి దూరం కావలసి వచ్చింది.రెండు కూటముల మధ్యఓట్ల తేడా11వేలే. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆర్జేడీ 144 స్థానాలకు పోటీ చేసి 75 స్థానాలు గెలవగా,బిజెపి 101 స్థానాలకు పోటీ చేసి74 సీట్లు గెలిచి రెండో పెద్దపార్టీగా నిలిచింది.కాంగ్రెస్ 70 సీట్లకు పోటీ చేసి కేవలం 19స్థానాలే గెలిచినందున ఈసారి 50 స్థానాలకే పరిమితం చేసికూటమిలో కొత్తగా చేరిన ముకేశ్ సహానీ నాయకత్వంలోని నిషదుల వికాస్ సీల్ ఇన్సాఫ్(విఐపి) పార్టీకి కనీసం డజన్ స్థానాలు కేటాయించాలని తేజస్వి యాదవ్ తలపోస్తున్నారు.గత ఎన్నికలలో 19 స్థానాలకు పోటీచేసిన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ 12 స్థానాలు గెలవగా 6 స్థానాలకే పోటీ చేసిన సీపీఐ 4స్థానాలకు పోటీ చేసిన సిపిఎం చెరి 2 సీట్లు గెలిచాయి. 2020లో కూడా నితీష్ ప్రాభవాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రం పన్ని చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపిని ఎగదోసి 137 స్థానాలకు అదీ జేడీయు పోటీ చేస్తున్న చోట్ల పోటీ పెట్టడంతో జేడీయు 43 స్థానాల్లో మాత్రమే గెలిచినా బిజెపికి తగిన సారథి లేక




మళ్లీ నితీశ్‌కే పట్టంకట్టక తప్పలేదు. ఈసారి కూడా అదే పన్నాగంలో భాగంగానే కమలనాథులు నితీష్ పేరుని ఎన్డీయే సీఎం అభ్యర్థిగా ప్రకటించడం లేదనే ఆరోపణలున్నాయి. అయితే నితీశ్ తప్ప మరొకరు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఝా స్పష్టం చేశారు.కమలనాథులు నోరుమెదపడం లేదు.అందుకే చిరాగ్ పాశ్వాన్ మొత్తం243 స్థానాలకు పోటీ చేస్తామని ప్రకటనలు ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీయే 30సీట్లు గెలిచింది. పాశ్వాన్ ఎల్జేపి5 ,బిజెపి 12,జేడీయూ 12,మాంజీ హిందుస్తాన్ అవామీ ఒక్క ఎంపీ స్థానాలు గెలిచాయి.గత గట్‌బంధన్ 9ఎంపీ స్థానాలు గెలవగా అందులో ఆర్జేడి 4,సిపిఎంఎల్ 2కాంగ్రెస్ 3స్థానాలు దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్‌గా పప్పుయాదవ్ గెలిచారు.బీహార్‌సామాజిక స్వరూపాన్ని పరిశీలిస్తే దాదాపు20శాతం దళితులుకాగా వారిలో పాస్వాన్లు 5శాతం,ముసాహార్లు 3శాతం,ఇతర దళిత కులాలవారు 10శాతం, 1.8శాతం ఎస్టీలు ఉన్నారు. 15.5శాతం ఉన్న అగ్రవర్ణాలు ప్రధానంగా బిజెపికి స్థానిక నాయకత్వాలు బలంగా ఉన్న చోట్ల కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. బ్రాహ్మణులు 3శాతం, భూమిహారులు2.8 శాతం కాయస్థులు0.6 శాతం ఉన్నారు.వీరిలో అత్యధికులు మోడీ నితీశ్ మద్దతుదారులు. 27శాతం బిసిలలో యాదవులు 14శాతం కాగా ముస్లింలు17 శాతం ఉన్నారు. వీరు ప్రధానంగా ఆర్జేడి,కాంగ్రెస్ మద్దతుదారులు.దాదాపు3శాతం ఉన్న కూర్మిలు,4శాతం ఉన్న కుస్వాహాలు బీహార్ ఉత్తర ప్రాంతంలో ఎన్డీఏకు, దక్షిణప్రాంతంలో మహాగట్ బంధన్‌కు ఓటేయవచ్చని అంచనా.7శాతం ఉన్న తెలి,కాను, బిసి బనియాలు ఎక్కువగా ఎన్డీఏ వైపు మొగ్గు చూపవచ్చు మైనారిటీలు ఎక్కువగాఉండే సీమంచల్ ప్రాంతంలో మజ్లీస్ పోటీచేస్తే గట్బంధన్ ఓట్లు చీలి ఎన్‌డియేకు లాభించవచ్చు. నితీష్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2006 నుండి పంచాయతీలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, బేటీ బచావ్..బేటీ పడావ్ కార్యక్రమం కింద 9వ తరగతి నుండి డిగ్రీవరకు రూ.94,100 ఒక్కోబాలిక ఖాతాల్లో జమచేస్తూ వచ్చారు.బాలికలకు 9వ తరగతి నుండి ఉచితసైకిళ్లు, ఆర్థిక సాయం అందిస్తూ మహిళల అక్షరాస్యత 20శాతం పెరిగేలా చేశారని మన్ననలు పొందారు.2006లోనే నితీష్ ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలలో50శాతం రిజర్వేషన్లు కల్పించింది. 2005లో గెలిచాక గృహహింస చట్టాలు కఠినతరం చేయడంతో అవి తగ్గి మహిళలకు ఎంతో ఊరట నిచ్చాయి. మహిళలు సొంతవ్యాపారాలు చేసుకోవడానికి ఒక్కోమహిళకు రూ.10వేలు ఆర్థికసాయం పంపిణీచేస్తూ వారి ఇళ్లలోదసరా పండుగ సంబరాలు నింపుతున్నారు.అయినా బిహార్ అసెంబ్లీకి కేవలం 26మంది,అంటే 10శాతం మహిళలు మాత్రమే ఎన్నికయ్యారు.బీహార్ జనాభాలో సగం మంది 25ఏళ్ల యువత. జనాభా అధికంగా ఉండటంతో ఉద్యోగ ఉపాధి కోసం బయటిప్రాంతాలకు వలస వెళుతున్నందున ఓటింగ్‌లో మహిళలే అధికంగా పాల్గొంటున్నారు. ప్రతివెయ్యిమంది పురుషులకు 918 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. రాహుల్, తేజస్విల ఓట్ల చోరీ జరిగిందనే ప్రచారం సంచలనం కలిగించింది.అందులో ఎంత మాత్రంనిజంలేదని కేంద్ర ఎన్నికల సంఘం,బీజేపీ ఖండిస్తున్నా అనుమానాలు తొలగిపోలేదు. ఇప్పటివర కు98శాతం పైగా అంటే 7,89,68,844 రిజిస్టర్డ్ ఓటర్ల తనిఖీ,డిజిట లై జేషన్ పూర్తయిందని,20లక్షల మంది ఓటర్లు మరణించారని,28 లక్షల మంది శాశ్వతంగా వలస వెళ్లారని,4.7 లక్షలమంది 2చోట్ల ఓటర్లుగా నమో దయ్యారని,మొత్తం ఓటర్లు 7.9 కోట్లు కాగా వారిలో 4.5 శాతం వారి నివాసాలలో లేరని యెన్నికల సంఘం ధృవీకరించింది. ఎన్డీయే, మహా గట్‌బంధన్ల మధ్యపోటీ నువ్వానేనా అన్నట్లున్నది.ఓట్ల తేడా ఒక్క శాతం గనుక ఇంకా నెలరోజులు పైగా వ్యవధి ఉన్నందున ,ప్రధాని మోడీ, నితీష్, రాహుల్, తేజస్వీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మక మైనవి. వాగ్ధాటిలో,ఎన్నికల మంత్ర, తంత్రాలలో ప్రధాని మోడీ మేటి గనుక, తన ప్రచార ధాటితో, మరిన్ని ఎన్నికల వాగ్దానాలతో ఎన్డీయేను ఆయన మళ్లీ విజయ పంథాన నడిపిస్తారని అధికార కూటమి అభిమానులు విశ్వసిస్తున్నారు ఎన్నికల సర్వేక్షకుడు ప్రశాంత్ కిషోర్ కొత్తగా ప్రారంభించినరంభించిన జన సురాజ్ పార్టీ గెలిచేంత ప్రభావం చూపలేకపోయినా ఏమేరకు, ఎంత శాతం ఎన్డీయే ఓట్లు చీలుస్తుందనేది వేచి చూడాల్సిందే. తేజస్విపై యువత మొగ్గు ఉన్నా మరికొన్ని ఇతర సామాజిక వర్గాలను కూడగట్టడం, భాగస్వామ్య పక్షాల మధ్య సజావుగా సీట్ల సర్దుబాటు పైనే, గట్బంధన్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.ప్రధాని మోడీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమే గనుక ఆయన విజయసాధనకు గట్టి ప్రయత్నాలే చేస్తారు. అక్టోబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక మరింత స్పష్టత రావచ్చు. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# వైద్యుల, రోగులకు వారధులు ఫార్మసిస్టులే

రామ కిష్టయ్య సంగన భట్ల

ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతిఒక్కరూ నానాపాట్లు పడుతుంటారు. చికిత్సకన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా,వెంటనే మందులు తీసుకుంటున్నారు.ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగుపరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా ఫార్మసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స,ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. అందువల్ల, ఫార్మసిస్ట్‌ప్రాముఖ్యత, పాత్ర గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మానవాళి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మాసిస్టుల పాత్రఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతాడు.రోగులకు కావాల్సిన మందులను,ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మందులు వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన, సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మాసిస్టులు కృషిసల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగుపరచి, రోగుల భద్రతను నిర్ధారించే, పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్‌లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం, నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగికి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పనిచేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు.కానీ జ్ఞానం, అనుభవపరంగా వారు డాక్టర్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యులవద్దకు వెళ్లలేని, వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు, ఔషధాలను అందించడంలోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవ యవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఔషధ లోపం, వాటిని నివారించడంలో ఫార్మాసిస్టుల వల్ల కలిగే పరిణామాలను చూసిన ఈరోజును ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీఅండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గుర్తించింది. కానీ అంతకుముందే 1912 సంవత్సరంలోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపుకోవడానికి ఎంపిక చేయబడింది. అప్పటి నుండి ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రారంభించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్యకరమైన జీవనానికి సలహాఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగుపరచడం, సురక్షితమైన,సమర్థవంతమైన మందులు,వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడంద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, కావలసినవారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన సేవలు అందిస్తున్న వారి ప్రతిభావంతమైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ●

# ప్రజావాక్కు



### జీఎస్టీ తగ్గింపు రాష్ట్రానికి లాభమా? నష్టమా?

జీఎస్టీ రేట్లుతగ్గితే వినియోగదారులకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. వస్తువులు,సేవలు తక్కువ ధరలకు దొరకడం వల్ల వినియోగం పెరిగి వ్యాపారానికి ఊతం లభిస్తుంది. దీర్ఘకాలంలో ఇది రాష్ట్రానికి పరోక్ష లాభాలను అందించగలదు. అయితే తక్షణ ఫలితాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. తెలంగాణ వంటి అభివృద్ధి దశలో ఉన్న రాష్ట్రానికి ఈ పరిస్థితి ఆర్థిక భారంగా మారవచ్చు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవలపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. ఇలాంటి సందర్భంలో అసలు ప్రశ్న ఏమిటంటే ఈ నష్టాన్ని ఎవరు భరించాలి? జీఎస్టీ ఒక జాతీయ పన్ను విధానం కావడంతో కేంద్ర ప్రభుత్వమే రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయాల్సిన బాధ్యత వహించాలి. ఇందుకోసం జీఎస్టీ పరిహార నిధి ఇప్పటికే ఏర్పాటు చేసినా, రాష్ట్రాలకు సమయానికి ఆ నిధి అందకపోవడం సమస్యగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### అహంకారం అంతరాలు చూస్తుంది

అహంకారం తలకెక్కితే అంతరాలు కనబడవు ఇందులో ఆరోగ్యకరమైన ఆత్మవిశ్వాసం,ఆత్మగౌరవం,తనను తాను గౌరవించుకునే భావన కూడా అహంకారం ఒక రూపమై వ్యక్తిగత లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుంది. కాని కొందరు తమ గుర్తింపు,విజయాలు లేదా సామర్థ్యాల గురించి ఉన్నతమైన భావన కలిగి ఉండి దర్పంతో ఇతరుల పట్ల ధిక్కారంతో కూడిన ప్రవర్తన, వారిని తక్కువగా చూసే స్వభావం.ఆత్మవిశ్వాసంతో పాటు మితిమీరిన ధైర్యం లేదా ముందుచూపు లేకుండా ప్రవర్తించడం, ఇది మొరటుగా లేదా అసంబద్ధంగా కనిపిస్తుంది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అభివృద్ధి అంటే ఏమిటి?

అభివృద్ధి ఎలా ఉండాలి, అసలు అభివృద్ధి అంటే ఏమిటి అని ఆలోచనలు చర్చలు ప్రతి రోజు నడుస్తుంటాయి. అయితే ఒక భౌగోళిక ప్రాంతంలో ఉన్న సహజ వనరులను విధ్వంసం చేసి తద్వారా సృష్టించబడిన ఆస్తి ఆ ప్రాంత పౌరులకు ఏ విధంగా ఉపయోగపడకపోతే ఎం లాభం?ఉత్తరాఖండ్‌లోనదులపైనఎలివేటెడ్ హైవేలు తెలం

- భారత అవినాష్, జనగామ

### ప్రపంచ శాంతికి దోహదం చేయగలరా?

పాలస్తీనా ప్రభుత్వాన్ని బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, పోర్చుగీసు దేశాలు గుర్తించాయి. అలాగే ఫ్రాన్స్ తదితర దేశాలు కూడా అదే బాటలో తమ సమ్మతిని తెలియచేసాయని వార్త. ఏటాజరిగే ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీకి దాదాపు 140 దేశాధినేతలు అమెరికాలోని న్యూయార్క్ నగరానికి నిర్దేశించిన తేదికి చేరుకోనున్నారు. ఈ సమావేశ ముఖ్యోద్దేశం ఇజ్రాయెల్ పాలస్తీనాల మధ్యసయోధ్య కుదర్చడమేనని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు గట్టిగా విశ్వసిస్తున్నాడు. ప్రపంచంలోని సగం దేశాలు ఈ ఎజెండాను సమర్థించడం మిక్కిలి హర్షింపదగ్గదే. ఇజ్రాయిల్ అధ్యక్షుడు నేతన్యాహుఆయన అమెరికా మిత్రుడు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలస్తీనాలోని గాజా సీటిని, ప్రజలను, ఆస్తులను ఏమన్నా ఇంకా మిగిలి ఉంటే వాటిని కాపాడే ప్రయత్నం చేయాలి.ఇప్పటికే తానుఏడుయుద్ధాలను ఆపానని తనంతతానే ఘనంగా చెప్పుకుంటూ నోబల్ శాంతి బహుమతికి అర్రులు చాస్తున్న శ్వేతసౌధాధిపతి ప్రపంచశాంతికి దోహదం చేయగలరా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధికరేట్లకు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి వెంకన్న దర్శనం కోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం 70,80 వేలమంది వస్తుంటారు.పైన వెంకన్న నిలువు దోపిడీచేస్తే, కింద బస్టాండు షాపులవారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు. పర్యవేక్షణ లేదు.అందరూ ఫిర్యాదుచేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాండులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది. వాటర్ బాటిల్ మీద కనీసం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమాన్యంవారు ఈదోపిడిపైన దృష్టిపెట్టి తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ఉపయోగం లేని గురుకుల వాషింగ్ మిషన్‌లు?

తెలంగాణ రాష్ట్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాషింగ్ మిషన్‌లు నిరుపయోగంగా ఉండడం వలన ప్రభుత్వ ధనం వృధా అవుతుంది.అట్టిమిషన్ గదులలో చూడడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అధికారులు ఆయా గురుకులంలో ఉన్న వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తెచ్చే విధంగా క్రీడల ఉపాధ్యాయిని పర్యవేక్షణలో వాషింగ్ మిషన్ ఉపయోగంలోకి తేవాలి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# దేశీయ బ్యాంకులపై విదేశీ పెత్తనమా?


డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశంలో మిలిటరీ పోలీస్ వ్యవస్థలు తప్ప అన్నిరంగాలలో విద్యా వైద్య పారిశ్రామిక సేవల తదితర రంగాలు ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తున్నాయి. ఇప్పుడు బ్యాంకులపై విదేశీ పెట్టుబడి సంస్థల పెత్తనం ఉండే విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతీయ బ్యాంకుల యాజమాన్యంలో ప్రవాసులకు వాటా ఉండవచ్చు. అయితే ఆ వాటా 15శాతానికి మించకుండా ఉండాలని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిమితి విధించింది. అయితే ఆ పరిమితిని అప్పుడప్పుడు ఉల్లంఘిస్తున్నారు. దీనివలన మరలా మన బ్యాంకులు పెట్టుబడిదారుల చేతుల్లోకిపోయే ప్రమాదం ఉన్నది. ఒకప్పుడు బ్యాంకులంటే పెట్టుబడిదారులవే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండు దశాబ్దాలు గడిచినంక కొన్ని బ్యాంకులను జాతీయంచేసి ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా బ్యాంకులను నియంత్రించారు. 1980లో మరల ఆరు బ్యాంకులను ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో రుణ సదుపాయాలు బ్యాంకుల నుంచి అంతంత మాత్రంగానే ఉండేవి. 1975లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించి ముఖ్యంగా సన్న చిన్నకారు రైతులకు గ్రామీణ చేతివృత్తుల వారికి రైతు కూలీలకు మాత్రమే ఈ గ్రామీణబ్యాంకులలో రుణాలు అందించాలని నిర్దేశించిగ్రామీణ అభివృద్ధికి తోడ్పడినాయి. ఇలా భారత ప్రభుత్వంబ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించి ప్రజల ముంగిటతెచ్చారు. ఆనాడు గ్రామీణ బ్యాంకులలో ప్రజలందరూ ఎంతోకొంత రుణ సదుపాయం పొందారనడంలో సందేహంలేదు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్నంతకాలం 1990 దశకానికి ముందు కాలంలో భారతీయ ఆర్థికరంగంలో చేపట్టిన పురోగమి చర్యలు అన్నిటిని నేడు గణనీయంగా నయా ఉదారవాదం వలన తిరుగుముఖం పట్టింది. ఉదాహరణకు ప్రధానంగా రుణాలకు సంబంధించి పాటించవలసిన ప్రమాణాలు అసలు ప్రాధాన్యతలు ఏమిటన్న నిర్వచనాన్ని మార్చివేశారు. అంతకుముందు రైతులు చిన్న ఉత్పత్తిదారులు చిన్న వ్యాపారులు బలహీన వర్గాల వారు ప్రధాన రంగంగా పరిగణించబడ్డాయి.ఇప్పుడు అటువంటి దిగువ తరగతుల ప్రజలకు బ్యాంకు రుణాలు



లభించడం దాదాపు అసాధ్యమయ్యే విధంగా విధానాలను మార్చివేశారు. ఇటీవల ఐద్వా చేసిన అధ్యయనం ప్రకారం ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు మైక్రోఫైనాన్స్ కంపెనీలకు బ్యాంకులు 10కన్నా తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. ఆ ఫైనాన్స్ కంపెనీలు పేద మహిళలకు 26శాతం వడ్డీకి రుణాలను ఇస్తున్నాయి. బ్రిటీష్ వారి కాలంలో గ్రామాల్లో వడ్డీ వ్యాపారి పేదలను ఏ విధంగా కొల్లగొట్టేవాడు అదే మాదిరిగా ఇప్పుడు జరుగుతున్నది. అంతేకాదు ఈ ఫైనాన్స్ సంస్థలకు బ్యాంకులు ఇచ్చే రుణాలను ప్రాధాన్యత రంగంగా పరిగణిస్తున్నారు. గతంలో బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ప్రకటించిన లక్ష్యాలలో వ్యవసాయానికి చిన్న వ్యాపారులకు చిన్నతరహా పరిశ్రమలకు తేలికగా మధ్య దళారీలు లేకుండా రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యం ఒకటిగా ఉండేది. ఇప్పుడు ఆ లక్ష్యమే దెబ్బతినింది. మరోపక్క బ్యాంకింగ్ రంగం యావత్తు ప్రభుత్వ రంగ బ్యాంకులతోసహా బడా పెట్టుబడిదారుల కనుసన్నల్లోకిపోయింది. ఆ బడా పెట్టుబడిదారులు బ్యాంక్ రుణాలను అత్యధికంగా పొందడం వాటిని తిరిగి చెల్లించకుండా ఉండడం వంటివి చేయకుండా వారి ఆటలు కట్టించడం కోసం గతంలో బ్యాంకులను జాతీయం చేసినారు. ఇప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాక్రమంగా తగ్గిపోతే, విదేశీ సంస్థల వాటా పెరిగితే బ్యాంకుల జాతీయకరణ గ్రామీణ బ్యాంకుల స్థాపన ఉద్దేశాలు కనుమరుగవుతాయి. ఇప్పుడు దీనికితోడు బ్యాంకులల్లో విదేశీ సంస్థల వాటా 15శాతానికి మించితే అప్పుడు విదేశీసంస్థల గుత్తాధిపత్యంతో పేదలు మధ్యతరగతి వారికి బ్యాంకు రుణాలు మరింత దూరం అవుతాయి. బ్యాంకుల్లో దాచుకున్న ధనం మరింతగా స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు ఈ పెట్టుబడిదారులు మళ్లిస్తారు.అందుకే ప్రస్తుతం ఉన్న 15శాతం పరిమితిని తొలగించాలని విదేశీ పెట్టుబడిదారులు ఒత్తిడి చేస్తున్నారు. అంతేగాక భారత ఆర్థికవ్యవస్థ మీద తన పట్టు పెరగాలంటే భారతీయ బ్యాంకుల మీద పెత్తనం సాధించడం సామ్రాజ్యవాదానికి కీలకమైన అంశంగా ఉంటుంది. నయా ఉదారవాదం అంటే సామ్రాజ్యవాదపు వ్యూహం అని మనం గమనించాలి.విదేశీ యాజమాన్యానికి విదేశీ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభిస్తుంది. అదే మాదిరి సహకారం భారతీయ యాజమానికి మన ప్రభుత్వం నుండి లభించదు. ఇలా నయా సామ్రాజ్యవాద విధానం వైపుగా మన బ్యాంకింగ్ వ్యవస్థను మన బ్యాంకులపై విదేశీ పెత్తనాలను అనుమతిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై పేద మధ్యతరగతి వాళ్లకి రుణాలు అందడం దుర్భరమవుతుంది. ●

खाद्य प्रसंस्करण उद्योग मंत्रालय
भारत सरकार

# భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థకు
## ఒక స్వాగత సింహ ద్వారం

4వ ఎడిషన్

WORLD FOOD INDIA 2025 25th to 28th September
प्रसंस्करण से समृद्धि



ప్రారంభోత్సవం

# శ్రీ నరేంద్ర మోదీ
భారత ప్రధానిచే

**25 సెప్టెంబర్, 2025 | 18.00 గం.లు ఆపై | భారత మండపం, న్యూఢిల్లీ**

### వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 ముఖ్యాంశాలు

**ప్రపంచంతో సారూప్యం, అపరిమిత అవకాశాలు**
1800+ ప్రదర్శకులు, 500+ అంతర్జాతీయ కొనుగోలుదారులు, 100+ దేశాలు.

**జీవ-పర్యావరణ సంరక్షణకు పురోగతి**
ప్రపంచ ఆహార నిబంధనల శిఖరాగ్ర సమావేశం 2025 మరియు ఇండియా అంతర్జాతీయ సముద్ర ఆహారోత్పత్తుల ప్రదర్శన, CEO రౌండ్ టేబుల్స్ స్టార్ట్-అప్ షోకేస్‌లు మరియు విషయ సంబంధిత సదస్సులు.

**సుమధురిమలు, భవిష్య సంభావాలు మరియు భాగస్వామ్యాలు**
లైవ్ ఫుడ్ జోన్స్, వినూత్న ఉత్సవ కేంద్రాలు మరియు క్రమ-విక్రయ సమావేశాలు.

**ప్రపంచం నుండి భారత్‌కు, ఒకే పైకప్పు నీడలో**
20+ దేశాల శిబిరాలు & 25+ రాష్ట్రాలు పాల్గొనటం.

### గత 11 సంవత్సరాలలో లక్ష్య సాధనలు

**విలువల చోదకత్వం, పురోగతి సాధికారిత**
ఫుడ్ ప్రాసెస్సింగ్ పరిశ్రమల నుండి గ్రాస్ వేల్యూయాడెడ్ (GVA) 2014-15లోని రూ.1.34 లక్షల కోట్ల నుండి 2023-24లో 2.24 లక్షల కోట్లకు పెరుగుదల.

**విశ్వ విశ్వాస, ఇండియా యొక్క అవకాశం**
ఇండియాలోని ఫుడ్ ప్రాసెస్సింగ్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 2014-15 మరియు 2024-25 మధ్యలో రూ.53 వేల కోట్లు పై బడింది.

**ప్రపంచ వేదికపై భారతీయ ఉత్పత్తుల చేరవేత**
ఇండియా నుండి ప్రోసెస్ట్ అయిన ఆహార ఎగుమతులు 2014-15లోని రూ.33 వేల కోట్లు నుండి 2024-25లో సుమారు రూ.86 వేల కోట్లుకు రెట్టింపు అయ్యాయి.

**ఒక దశాబ్ద కాలం యొక్క దృఢమైన, స్వయం పోషక పెరుగుదల**
ఈ రంగం అత్యంత ప్రశంసనీయ పెరుగుదల సాధించి మరియు 2023-24 ముగింపుగా గత తొమ్మిది సంవత్సరాలు పైగా 6.55% వార్షిక సగటు పెరుగుదల రేట్‌ను దాటింది.

DD న్యూస్‌పై ప్రత్యక్ష ప్రసారం

www.worldfoodindia.gov.in @worldfoodindia

WFI 2025 వీక్షించటానికి స్కాన్ చేయండి



బుధవారం కవిసమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, నరసింహారెడ్డి, బాలాచారి, రమాదేవి, శివకుమార్ తదితర అతిథులు

## సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర అత్యంత కీలకం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** సామాన్య ప్రజలను కూడా తమ రచనలతో ఎంతగానో ప్రభావితం చేయగలుగుతున్న కవులు, కళాకారులు సమాజాన్ని చైతన్యవరచడంలో వారి పాత్ర చాలా కీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, స్వాతంత్రోద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తదితర ఉద్యమాల్లో కవులు, కళాకారులు, సాహితీ వేత్తలు ప్రజలను జాగృతం చేసి ఉద్యమాలకు ఊపుతెచ్చారని గుర్తుచేశారు. రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూపల్లి కృష్ణారావు విశిష్ట అతిథులు ప్రభుత్వ తెలుగు భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి చైర్మన్ బాద్మి శివకుమార్, నెల్లుట్ల రమాదేవి తదిత రులతో కలిసి జ్యోతి ప్రకాశనం చేసి కవిసమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యానికి గొప్ప చరిత్ర ఉందని, నన్నయ, తిక్కన, ఎర్రా ప్రగడ నుండి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, దాశరథి, సినారె, కాళోజీలాంటి మహా నుభావుల రచనలు ప్రజలను ఉత్తేజపరిచాయని చెప్పారు.అనంతరం 150 మంది కవులు, 8 అవర్దనాలలో అద్భుత కవితాగానం వీనులవిందు చేయగా కవిసమ్మేళనం విజయవంతంగా ముగిసింది.

## అక్రమార్కులకు శిక్షలు పడేలా చేయాలి

### సిఎం రేవంత్ రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ వారిపై ఏసిబి పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేస్తున్నా వారిపై విచారణ అంతే వేగంగా జరగడం లేదని, ఇదే సమయంలో మెజారిటీ కేసుల్లో దోషులకు శిక్షలు పడడం లేదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రభుత్వంపై ప్రజల్లో మలకన భావన ఏర్ప డుతుందని, అవినీతి అధికారులకు శిక్షలు పడేలా చేసేవే సర్కార్ రుపై అందరికి నమ్మకం ఏర్పడుతుందని సిఎం రేవంత్ రెడ్డికి ఆయన సూచించారు. ఈ మేరకు పద్మనాభ రెడ్డి బుధవారం సిఎంకు ఒక లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీసీజ పదుల సంఖ్యలో అక్రమార్కులను ఏసిబి పట్టుకుం టోం దని, అయితే ఇందులో పదిశాతం కేసులు కూడా చివరి వరకు నిలవడం లేదని ఆయన ఆవేదన చెందారు.

## 234 మద్యం బాటిళ్ల సీజ్

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:**శంషాబాద్ అవుట్ స్కాట్స్ పరిసర ప్రాంతాల్లో ఎఇఎస్ ఏ. శ్రీనివాసరెడ్డి డీటీఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది కలిసి ఎన్‌డిపిఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) కోసం బుధవారం తనిఖీలు నిర్వహించారు.గోవా,లక్నో,హర్యానా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న మద్యాన్ని తెలంగాణలో తీసుక వెలుతున్న సందర్భంగా కార్గును, ఇతర వాహా నాలను తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 220 ఎన్‌డీపీఎల్ మద్యం బాటిళ్ల లభ్యమయ్యాయి.నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కువ మొత్తంలో మద్యాన్ని తీసుకు వెళుతున్న ఆరుమందిపై ఆ కేసులు నమోదు చేశారు.మల్కాజిగిరి ప్రాంతంలో షేక్ అహ్మదొద్దీన్ అనే వ్యక్తి వద్ద ఎస్‌ఎస్‌ఎఫ్ టీం ఎస్సై మంజు సిబ్బంది కలిసి 14 స్కాచ్ విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

## దసరా సెలవులు ప్రకటించాలి

### మంత్రికి సీతక్కకు విజ్ఞప్తి చేసిన అంగన్‌వాడీ టీచర్లు

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:**దసరా సెలవులు ప్రకటించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్కకు విజ్ఞప్తిచేశారు. బుధవారం వారు సచివాలయంలో మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందచేశారు.అంగన్‌వాడీ లబ్దిదారులకు టేక్ హోమ్ రేషన్ రూపంలో పౌష్టి కాహారం అందజేస్తామని, అంగన్వాడీ టీచర్లకు పెళ్ళిల్లకు బతుకమ్మ ఆడుకునే అవకాశం కల్పించాలని వారు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మంత్రి సీతక్కకు వినతి పత్రం సమర్పించిన అంగన్వాడీ టీచర్లు సానుకూలంగా స్పందించిన మంత్రి అంగన్వాడీ కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో ఐ ఎన్ టి యు సి సి అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగ న్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు డి.అన్నపూర్ణ, నసీన్, సుజాత, గిరిజ తదితరులు ఉన్నారు.

## రూ.15 వేల కోట్ల ఆస్తులను కాపాడిన హైడ్రా: వీహెచ్

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:**హైదరాబాద్ లో 15వేల కోట్ల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కాపాడగలిగారని మాజీ పిసిసి అధ్యక్షులు,మాజీ ఎంపి హనుమంత రావు అన్నారు.గాంధీ భవన్ విలేకరులతో మాట్లాడుతూ హైడ్రా కారణంగా అక్రమాలను తొలగిపోతున్నా ప్రతిపక్షాలు మాత్రం తట్టుకోలేక పేదోళ్ల ఆస్తులు కూలగొడుతున్నారని ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. బతుకమ్మకుంటను సర్వాంగ సుందరంగా చేయడానికి హైడ్రా చేసిన కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. హైదరాబాద్‌లో ఎన్నో చెరువులు సంరక్షణ చేయబడుతున్నాయని ఆయన అన్నారు. జలవనరుల సంరక్షణ, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ యజ్ఞంలో పేదోళ్ల ఇండ్లు కూలగొడితే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన గుర్తుచేశారు. హైడ్రా కు ఇంకా ఎక్కువ పవర్స్ ఇస్తే ఇందిరా గాంధీ ఇచ్చిన అసైన్డ్ కబ్జా భూములు చాలా బయటకు వస్తాయని అభిప్రాయ పడ్డారు. నిజాం ఎన్నో భూములు వదిలేసి పోయిన భూములు కూడా కబ్జా అయ్యాయి అని ఆయన అన్నారు.వాటిని కూడా కాపాడాలని ఆయన చెప్పారు.



మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైన రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయండి: కృష్ణయ్య

**హైదరాబాద్,సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దా నం ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ఐటీపరిశ్రమల శాఖ సమాచార శాఖా మంత్రి డి.శ్రీధ రాబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం మంత్రితో ఆయన సమావేశమ య్యారు. నిరుద్యోగయువకుడు అశోక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష తొమ్మి ది రోజులకు చేరుకున్నదని, ఆయన ఆరోగ్యం బాగా క్షీణించిందని, ఆయనతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, చెరుకు మణికంఠ, రవి కుమార్ యాదవ్, అనంతయ్య, రాజు నేత, నీల వెంకటేష్, రాజు యాదవ్, రాజు గౌడ్, కోన మహేందర్, శివ, నరేష్, కులదీప్ సింగ్, లక్ష్మణ్, లక్ష్మీ కాంత్, విరేశ్, సునీల్ మనేజ్ మరియు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై ఉన్నత స్థాయి సమావేశం జరపాలని కోరారు. ఎన్నికల వాగ్దానం ప్రకారం ఉద్యోగ భర్తీ చేయాలని తపన కనిపించడంలేదు అన్నారు.

# వేగవంతంగా మేడారం అభివృద్ధి పనులు

## అధికారులతో మంత్రులు సీతక్క, కొండా సురేఖ సమీక్ష





**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి చేపట్టిన మేడారం అభివృద్ధి పనులపై ప్రభుత్వం వేగం పెంచింది. సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం నాడు అధికారికంగా ప్రణాళికను ఖరారు చేయగా, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క, వరంగల్ నుంచి మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశానికి దేవా దాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామ య్యార్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్, పంచాయతీ రాజ్ ఈఎన్సీ ఎన్.ఆశోక్, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ, 'మేడారం అభివృద్ధి ప్రణాళిక సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేయడంతో కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇది ఒక మహా ఘట్టం. ఈ చరిత్రాత్మక పనిలో మీరు అందరూ భాగమవుతున్నారు. ఈ కృషి శాశ్వతంగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. మేడారం కీర్తి వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి పనులు ఉండాలని భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అని మంత్రులు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యాల కోసం మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు. అలాగే మేడారం అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి వర్కింగ్ డ్రాయింగ్స్, స్ట్రక్చరల్ డిజైన్స్‌ను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, తదనుగుణంగా పనుల అంచనాలను సిద్ధం చేసి టెండర్లు తక్షణమే పిలవాలని మంత్రులు ఆదేశించారు.

## యూరియా అడిగిన ఎస్టీ రైతులపై అమానవీయ చర్యలకు పాల్పడ్డ పోలీసులు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** యూరియా కోసం అడిగిన ఎస్టీ రైతుపై పోలీసులు ఇలాంటి అమానవీయ చర్యలకు పాల్ప డటం దారుణం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని బయటపెడు తుందన్నారు. కులం పేరుతో దూషించడం, కుటుంబాన్ని అవమానిం చడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంఅన్నారు. రైతుల సమస్యలు పరిష్క రించా ల్సిన బదులు వారిపైనే దాడులుచేయడం ఘోరమైన చర్య అన్నారు. గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా రైతుల నిరసనలపై ఉక్కుపాదం మోపిందని, ధర్నా చౌక్‌ను ఎత్తేసిందన్నారు. ఖమ్మంలో గిట్టుబాటు ధర అడిగిన రైతులకు సంకెళ్లు వేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడు స్తూ రైతులకు బేడీలు వేసే వరకు దిగజారిందన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభు త్వం వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులకు న్యాయం చేయాలి. లేకపోతే ఎస్సీ, ఎస్టీ, రైతులకు అండగా బిజెపి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కట్టడి చేస్తుందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.1618 కోట్లు చెల్లింపు

### హౌజింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 ,ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభు త్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బుధవారం నాటికి రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు తెలిపారు. ఇంతవరక బేస్ మెంట్‌స్థాయి రూ. 1210.76 కోట్లు (1,21,076 ఇండ్లకు), అదేవిధంగా రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) రూ.252.64 కోట్లు (25,264 ఇండ్లకు) రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి) : రూ. 155.44 కోట్లు (7,772 ఇండ్లకు) ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ఆధార్ నెంబరు ఆధారంగా నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వరంగల్ ఇన్‌ఛార్జ్ ఆర్‌జేడిగా గోపాల్

### సీవోఈగా జయప్రద బాయి పూర్తి బాధ్యతలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 24:** ఇన్‌ఛార్జ్ రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడి) వరంగల్‌గా హన్మకొండ డిఐఈవో గోపాల్‌ను నియమిస్తూ ఇంటర్ విద్య డైరక్టర్ కృష్ణ ఆదిత ప్రొసిడింగ్స్ ఇచ్చారు. ప్రస్తుతం వరంగల్ ఆర్‌జేడిగా ఉంటూ ఇంటర్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (సీఈవో)గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న జయప్రద బాయికి సీఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించిన ప్రొసిడిం గ్స్‌ను ఇంటర్ విద్య డైరక్టర్ కృష్ణ ఆదిత్య బుధవారం జారీ చేశారు. వెంటనే వారు వారి కొత్త స్థానాల్లో చేరాలని ప్రొసిడింగ్స్‌లో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు హన్మకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి(డిఐఈవో) ఎ. గోపాల్ వరంగల్ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్యకు ఇన్‌చార్జ్‌గా కొనసాగనున్నారు.

## ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్‌ను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,సెప్టెంబరు 24 ,ప్రభాతవార్త :** వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఆకస్మికంగా తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫెడ్ పనితీరు, నిర్వహణ, ఉద్యోగుల హాజరు, రైతులకు అందిస్తున్న సేవ లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన ఆయిల్‌ఫెడ్ ఎండి శంకరయ్యతో పలు అంశాలపై చర్చించారు. సమయపాలన పాటించని సిబ్బంది పట్ల తగిన చర్యలు తీసుకోవాలని ఎండిని ఆదేశించారు.

### వికారాబాద్ జిల్లాలో ఎసిబి సోదాలు

## పట్టుబడిన మండల వ్యవసాయ అధికారి భూపతి



**కోట్‌పల్లి,సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లాలో మరోసారి ఏసీబీ రైడ్స్ కలకలం సృషించాయి. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న భూపతి జయశంకర్ ఓ ఫర్టిలైజర్ షాప్ అనుమతుల కోసం రూ,1, లక్ష, రూపాయాలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికా రులకు సంప్రందించారు. దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి బుధ వారం సాయంత్రం ఫర్టిలైజర్ షాప్ యాజమాని నుంచి రూ,1, లక్ష డబ్బులు తీసుకుంటుడంగా రెడ్‌హ్యాం డెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకు న్నారు. ఇంకా పూర్తి వివ రాలు ఏసీబీ అధికారులు వెల్లడించలేదు.

## టిజిపిఎస్‌సి సభ్యులుగా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ ప్రమాణం

### ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం




**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 24:** తెలం గాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. నాంపల్లిలోని కమిషన్ కార్యాలయమైన ప్రతిభ భవన్‌లో ఆయనతో కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్, ప్రొఫెసర్ యాదయ్య, పాలవాయి రజనీ కుమారితోపాటు కమిషన్ కార్యదర్శి డాక్టర్ ప్రియాంక అలా పాల్గొన్నారు. టిజిపిఎస్‌సి సభ్యులుగా ముగ్గురిని నియమిస్తూ ఈ నెల 22న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కొత్త సభ్యులుగా చంద్రకాంత్ రెడ్డి, ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్, విశ్వప్రసాద్‌ను నియమించిన సంగతి తెలిసిందే.

## ప్రతిభకే ప్రథమ తాంబూలం: తెలుగు వర్సిటీ విసి నిత్యానందరావు




కీర్తిపురస్కార గ్రహీతలతో నిత్యానందరావు, భూపతిరావు, హానుమంతరావు, రామమూర్తి తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పురస్కారాల ఎంపికలో ప్రతిభకే ప్రథమ తాంబూలమని విశ్వవిద్యాలయం ఉపాధ్య క్షుడు ఆచార్య వెలుదండ నిత్యా నందరావు తెలిపారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సామాజిక తదితర రంగాలలో లబ్ధప్రతిష్టులై ఆయా రంగాలకు చేస్తున్న కృషి, అనుభవం, ప్రతిభ కొలమానంగా తీసుకుని ఆయా పుర స్కారాలు అందజేస్తుందని అధ్యక్షో పన్యాసంలో ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది 30ఏళ్ల బోధనా అనుభ వమున్న పరిణిత వయస్కులై ఎందరో విద్యార్థులను కళారంగానికి పరిచయం చేసిన విశ్వవిద్యాలయ అధ్యాపకులను పురస్కార ఎంపిక కమిటీ గుర్తించి కీర్తి పురస్కారాలతో సత్కరించడంలో ఔచిత్యముందని ఎంపికను సమర్థించుకున్నారు. బుధవారం విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణంలో కీర్తి పురస్కారాలకు ఎంపికచేసిన 48మందిలో వివిధరంగాల్లో విశేషసేవలు మిగతా 24మంది ప్రముఖులకు 2024 సంవత్సరానికిగాను కీర్తిపురస్కారాలను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, విశిష్ట అతిథులు ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్టణ పర్యావరణ ప్రాంతీయ అధ్యయన కేంద్ర పూర్వ సంచాలకుడు ఆచార్య ఎస్.భూపతిరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవావిభాగం అసి స్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులతో కలిసి అందజేశారు.

పురస్కార గ్రహీతలను శాలు వా, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, 5,116 రూపాయల నగదుతో ఘనంగా సత్కరించి అభినందించారు. వ్యక్తిత్వ వికాసరంగంలో కీర్తి పురస్కారం అందుకున్న 92ఏళ్ల ప్రముఖ ఇంజనీర్ తిరువక్కల్ శోభనాద్రి 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు సభకు స్వాగతోపన్యాసంలో వివిధరంగాల్లో విశ్వవి ద్యాలయం చేస్తున్న కృషిని వివరించగా, రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు. స్మారక కీర్తి పురస్కారాలు అందుకున్న వారిలో ఆచార్య కె.సత్యలక్ష్మి, పద్మ మధునాపంతుల, బి.వి.దుర్గాభవాని, గిద్దె రామనర్సయ్య, ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి, గోవిందరాజు చక్రధర్, కె.వీణారెడ్డి, ఆచార్య కె.లావణ్య, డా. బిహెచ్. పద్మప్రియ, మేకా రామకృష్ణ, డా. వెంకట్ గోవాడ, పి.ఉమా మహేశ్వర పాత్రుడు, డా. కె.రత్నశ్రీ, టి.శోభనాద్రి, బి.సాంబశివరావు, డా. ఎస్.యాదగిరి, ఎన్.సుభాషిణి, కమలాకర భారతీదేవి, జి.రమ్యశ్రీ, నెల్లుట్ల వెంకరమణరావు, డా. పి.కల్పవల్లి, వురిమళ్ళ సునంద, డా. కె.శ్రీనివాసాచారి, కుంట సదయ్యలు ఉన్నారు.



## గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు

**హైదరాబాద్,సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ఆధ్వర్యంలో బుధవారం గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు జరిగాయి. సునీత రావు మాట్లాడుతూ అశ్వయుజ అమావాస్య ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజులు. మహిళలు. పిల్లలు పెద్దలు. ఆట.పాటలతో. కోలాటాలతో. ఆనంద ఉత్సాహాలతో బతుకమ్మ ఆడుతారని తెలిపారు. బతుకమ్మ పండుగలో గౌరమ్మను పెట్టి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు పెట్టి పసుపు కుంకుమ పెట్టి పూజించడం జరిగిందని చెప్పారు. తొమ్మిది రోజులు 9 అవతారాలు దుర్గామాతను పూజించడం జరుగుతుందని అన్నారు. మహిళలు పసుపు కుంకుమలు కలకాలం ఉండాలని బతుకమ్మను గౌరమ్మను పూజిస్తారని సునీత రావు అన్నారు. రంగు రంగుల పూలతో పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తారు. ప్రతి ఒక్క పువ్వు పెట్టి బతుకమ్మను చేసి ఆడి చెరువులో నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు ఎంపీ హనుమంతరావు, ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి, డిస్టిక్ ప్రెసిడెంట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు, బ్లాక్ ప్రెసిడెంట్స్ అధిక సంఖ్యలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## హరీష్, కెటిఆర్ చెప్పే నీతులు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి

### టిపిసిసి క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవి

**హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** హరీష్ రావు, కెటిఆర్ శ్రీరంగ నీతులు చెప్తున్నారు. వాళ్ళమాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని 50యేండ్లు వెనక్కి తీసుక పోయారని ఆరోపించారు. కులగణన, బిసి బిల్లును అసెంబ్లీ లోపెట్టిన గొప్ప నాయకుడు రేవంత్‌రెడ్డి అని కీర్తించారు. మళ్ళీ అధికారంలోకి వస్తామని బిఆర్ఎస్ నాయకులు పగటికలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్‌కు గుండుసున్నా ఖాయం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాట లను ప్రజలతో పాటు, మీడియా గమనించాలని కోరారు. ఇప్పటికైన నిర్మాణా త్మక ప్రతిపక్షంగాఉండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను స్వాగతించం డని ఆయన హితువు పలికారు. ప్రభుత్వం తీసుకు వస్తున్న విప్లవాత్మక మార్పులకు ప్రజలు తోడుగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు.

## గ్రూప్-1పై హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు స్వాగతిస్తున్నాం

### మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్


**హైదరాబాద్, సెప్టెంబరు 24,ప్రభాతవార్త:** గ్రూప్-1పై హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు స్వాగతిస్తున్నామని, ఉద్యోగాలు రాకుండా అడ్డుకుని నిరుద్యోగుల జీవితాలతో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఆడుకుంటున్నారనీ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్న వాళ్లకి కోర్టు తీర్పు చెంపపెట్టు అని చెప్పారు. గ్రూప్ 1 ర్యాంకర్లపై బిజెపి, బిఆర్ఎస్ నేతలు నీచ రాజకీయాలు చేశారని విమర్శించారు. ర్యాంకర్ల తల్లితండ్రులు ఆవేదనకు గురయ్యేలా చేశారు రాష్ట్రం వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్ 1 పోస్టు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కోర్టు తీర్పుతోన్యాయ స్థానాలపై ప్రజలకు ఉన్న విశ్వాసం పెరిగిందని అన్నారు.

### నిరుద్యోగుల మధ్య విద్వేషాలు సృష్టించిన ప్రతిపక్షాలు

#### టిపిసిసి జనరల్ సెక్రటరీ: చనగాని దయాకర్

నిరుద్యోగుల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలనే కుట్రలు చేసిన ప్రతిపక్షాలను యువత ఇప్పటికైన అర్థంచేసుకోవాలని టిపిసిసి జన రల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు. గ్రూప్ 1 నియామకాల పై హైకోర్ట్ డివిజన్‌బెంచ్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని చనగాని హర్షం వ్యక్తం చేశారు. దయాకర్ మాట్లాడుతూ సింగల్ బెంచ్‌పై డివిజన్ బెంచ్ స్టే ఇవ్వ దంగ్రూప్-1 ఔత్సాహికులకు నైతికవిజయం అన్నారు. కెటిఆర్ లాంటి వాళ్లకు ఇలాంటి తీర్పు చెంప పెట్టు లాంటిది అన్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు గ్రూప్ 1 పరీక్షల పై తప్పుడు ప్రచారాలు చేసి నిరుద్యోగుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా తప్పు తోవ పట్టించారు అని చనగాని దయాకర్ అన్నారు.

## ఓటుకు నోటు కేసు దర్యాప్తు ముమ్మరం చెయ్యాలి: ముత్తయ్య




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జెరూసలెం మత్తయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** ఓటుకు నోటు కేసును తిరిగి మళ్లీ దర్యాప్తు చేయాలని ఓటుకు నోటు కేసు ఏ4 నిందితుడు జెరూసలేం ముత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పుడే తనకు కేసు నుంచి విముక్తి కలిగి, న్యాయం కలుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేసులో తొమ్మిదేళ్లుగా ఈడీ, ఎసిబి ఇష్టానుసారంగా తిప్పుతుండటంతో మానసికంగా కుంగిపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నాపై కుట్ర చేసి, నాతో తప్పుడు వాంగ్మూలం తీసుకొన్నారని, నిజాలు బయటకు రావండా చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో ప్రత్యక్ష, పరోక్ష నిందితులను, రాష్ట్ర హైకోర్టులో విచారణ సమయంలో ఆదారాలను రూపు మాపిన ఎసిబి అధికారులను, అసలు దోషులను తప్పించుకొనేందుకు సహకరించిన పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల నేతలపై సత్వర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కేసు వ్యవహారంలో తనెంతో ఇబ్బంది పడుతున్నా, సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి తన మానవత్వం చూపకపోవడం విచారకరమన్నారు. ఎపి సిఎ చంద్రబాబు కన్నుసన్నల్లో రేవంత్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు నాకెక్కడ మద్ద తుగా లేరన్నారు. కేసులో ఒరిజినల్ ఫైల్ లేదని, చంద్రబాబు మాట్లాడిన సిడి కూడా లేదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఓటుకు నోటు కేసు పునఃదర్యాప్తు ప్రారంభిస్తే ప్రత్యక్ష సాక్షి , అప్రూవల్‌గా మారిన తనను అంతమొందించే కుట్రలు చేస్తున్నారని తనకు వన్ ప్లస్ వన్ భద్రత పెంచి ఫోర్ ప్లస్ ఫోర్ విత్ గవర్నమెంట్ వెహికల్ ఇచ్చి, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయమై సుప్రీంకోర్టు సిజెఐకు లేఖ అందజేశానని తెలిపారు.




# ఆసియా కప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

## సూపర్‌ఫోర్‌లో 41 పరుగులతో బంగ్లాపై విజయం

**దుబాయి, సెప్టెంబరు 24:** ఆసియాకప్ టోర్నీలో సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను భారత్‌చిత్తుచేసింది. 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై గెలిచి భారత్ జట్టు ఫైనల్‌కు దూసుకుపోయింది.. తొలుత టాస్ గెలిచిన బంగ్లా జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత్ జట్టు బంగ్లా బౌలర్లనను ధీటుగా ఎదుర్కొన్నారు. భారత్. ఓపెనర్లు అభిషేక్ శర్మ(75), శుభ్‌మన్ గిల్(29)లు ధనాధన్ ఆడి భారీ స్కోర్‌కు గట్టి పునాది వేసినా మిడిలార్డర్ నెమదించి మిడిల్ ఓవర్లలో వరుసగా వికెట్లు పడడంతో స్కోర్ వేగం తగ్గింది. పవర్ ప్లే తర్వాత అభిషేక్ తనదైన స్టయిల్లో విధ్వంసం సృష్టించగా ఆఖర్లో హార్దిక్ పాండ్యా (38) మెరుపు షాట్లతో జట్టుకు మంచి స్కోర్ అందించాడు. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది సూర్యకుమార్ సేన. ఆసియా కప్ సూపర్ 4 తొలి పోరు పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లోనూ ఓపెనర్ అభిషేక్ శర్మ(60 నాటౌట్) విధ్వంసంతో పోరాడగలిగే స్కోర్ చేసింది. తొలి మూడు ఓవర్లలో స్కోర్ 17 మాత్రమే. సైఫుద్దీన్ ఓవర్లో నాలుగు ఫోర్లతో అభిషేక్ రెచ్చిపోవడంతో పవర్ ప్లేలో ముగిసే సరికి స్కోర్ 72కు చేరింది. ఈ క్రమంలోనే ఈ లెఫ్ట్ హ్యాండర్ 25 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన శుభ్‌మన్ గిల్ (29) బ్యాటింగ్ ఆర్డర్లో ముందొచ్చిన శివం దూబే(2)లు త్వరగా ఔటయ్యారు. దాంతో, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(3)తో జట్టుకు భారీ స్కోర్ అందించాలనుకున్నాడీ యంగ్‌స్టర్. దాంతో టీమిండియా 200 కొడుతుందనిపించింది.కానీ, ముస్తాఫిజుర్ బౌలింగ్‌లో అభిషేక్ అనూహ్యంగా రనౌట్ కాగా చివరి బంతికి జకీర్ అలీ డైవింగ్ క్యాచ్‌తో సూర్య కూడా పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా(38), తిలక్ వర్మ(5)లు ఐదో వికెట్‌కు 15 రన్స్ జోడించారంతే. అక్షర్ పటేల్(10 నాటౌట్) అండగా ధనాధన్ ఆడిన పాండ్యా గ్యాప్‌లో పవర్ ఫుల్ షాట్లు కొడుతూ బౌండరీలు రాబట్టాడు. కానీ, చివరి ఓవర్లో ఆఖరి బంతికి సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద దొరికిపోయాడు. దాంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. బంగ్లా బౌలర్లలో రిషాద్ హుస్సేన్ రెండు, ముస్తాఫిజుర్, తస్కిన్ అహ్మద్, సైఫుద్దీన్‌లు చెరొక వికెట్‌తీసారు. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాజట్టు 127 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్ విజయం సులువయింది. జట్టులో ఓపెనర్ సైఫ్ హసన్ 69 పరుగులుచేసాడు. 51 బంతుల్లో మూడు ఫోర్లు,ఐదు సిక్స్‌లు బాది ఒంటరిపోరాటంచేసాడు. పర్వేజ్ ఇమాన్ 21పరుగులతోపర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ మూడు, వరుణ్‌చక్రవర్తి రెండు, బుమ్రా 2, అక్షర్‌పటేల్, తిలక్‌వర్మ చెరొక వికెట్ తీసి బంగ్లా జట్టుకు చుక్కలుచూపించారు. ఇక ఆసియాకప్‌నుంచి శ్రీలంక వైదొలగడంతో రెండో బెర్త్‌కోసం పాకిస్తాన్ బంగ్లాదేశ్‌లు మంగళవారం తలపడుతున్నాయి.

# మోడీ, చంద్రబాబు డైరెక్షన్‌లో సిఎం రేవంత్

## శ్రీరాముడు కూడా బిజెపిని అయోధ్యలో ఓడించాడు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు24:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ భవన్‌లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కరీంనగర్‌లో ఒక్క బడి తేలేదు.. కనీసం గుడి కూడా తేలేదు. అయినా కరీంనగర్ వాళ్లు బీజేపీకే ఓటు వేస్తున్నారు. బీజేపీ మోసం రాముడికి కూడా అర్థం అయింది. అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారు. కానీ కరీంనగర్ లో మాత్రం బీజేపీనే గెలిపిస్తున్నారు అని కేటీఆర్ అన్నారు. అవసరం లేకున్నా వేసిన జీఎస్టీని ఎత్తేసి కేంద్రం పండుగ చేసుకోండి అంటుంది అని కేటీఆర్ ఎద్దేవా చేశారు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండుసున్నా అని కేటీఆర్ అన్నారు.మోదీ,చంద్రబాబు ఆడిస్తున్నట్లు కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే తప్పులేదు గానీ, కేసీఆర్ 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేలకోట్లు ఖర్చు చేస్తే లక్షకోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారంచేశారని మండిపడ్డారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్షకోట్ల అవినీతిఎలా సాధ్యమో ప్రజలు కూడా ప్రశ్నించలేదని అన్నారు.

# ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు

**ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, లెక్చరర్లకి ఎఫ్ఆర్ఎస్**

**విద్యార్థుల హాజరుపై ప్రతిరోజూ తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్**

**మరో 494 పోస్టుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

**గతయేడాది కంటే పెరిగిన అడ్మిషన్లు: విలేకరులతో చిట్‌చాట్‌లో కృష్ణ ఆదిత్య**

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 24:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యలో భారీ సంస్కరణలకు చర్యలు చేపట్టారు. ఇటు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయడంతోపాటు.. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో వారంలో తప్పనిసరిగా యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్ పిరియడ్‌లను అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దాంతోపాటు ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయడం కోసం గత రెండు, మూడు సంవత్సరాలలో ప్రారంభమైన కొత్త కాలేజీల్లో జేఎల్ పోస్టుల కోసం అదనంగా 494 పోస్టులను మంజూరు చేయాలని కోరుతూ ఇంటర్ విద్య కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇంటర్ విద్య డైరెక్టర్, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య విలేకరులతో బుధవారం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్‌ను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌లో భాగంగా విద్యార్థులతోపాటు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది హాజరును తీసుకుంటున్నారు. విద్యార్థులకు సంబంధించిన హాజరు వివరాలను ప్రతిరోజూ వారి తల్లి దండ్రులకు ఎస్ఎంఎస్ రూపంలో తెలియజేయనున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు ప్రతిరోజూ కాలేజీకి వెళుతున్నారా? లేదా? అనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఇంటర్‌లో కొత్త సిలబస్‌ను సూత్రప్రాయంగా అనుమతించిన నేపథ్యంలో ప్రభుత్వ అనుమతి, అనంతరం ప్రింటింగ్ ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున కొత్త సిలబస్‌ను వచ్చే ఏడాది నుంచి అమలు చేసే అవకాశం ఉంది. కొత్తగాల్యాబ్ టి సిస్టమ్ అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం నందన్ నీలేకని సంస్థతో ఎంవోయూ చేసుకున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. కొత్తగా ఇంటర్ విద్య శాఖలో 494 పోస్టులకు భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని.... క్యాబినెట్ ఆమోదించి కమిటీకి సిఫారసు చేసిందని తెలిపారు. జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తరగతి గతులను సిసి కెమెరాల ద్వారా ఇంటర్‌బోర్డ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్నారు. జూనియర్ కాలేజీల్లో 1,62,249 మంది అడ్మిషన్ పొందంగా వారిలో 1,42,928 మంది విద్యార్థుల సమాచారం ఉందని.. మరో 18 వేల విద్యార్థులు సమాచారం లేదన్నారు. త్వరలోనే దీనిని కూడా ఆన్‌లైన్ చేస్తామని కృష్ణ ఆదిత్య తెలిపారు. లెక్చరర్లు, సిబ్బంది సెలవులను, హాజరు, గైర్హాజరును కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్ పరీక్షలకు కేంద్రాలుగా అనుమతిస్తే వాటిల్లో తప్పకుండా సిసిటివి ఏర్పాటు చేయాలని.. లేదంటే పరీక్ష కేంద్రాలకు అనుమతి నిరాకరిస్తామని కృష్ణ ఆదిత్య తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పెరిగాయన్నారు. గతే ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో 83635 మంది విద్యార్థులు చేరగా.. ఈ ఏడాది 2025-26లో ఈ నెల 24 వరకు 91853 మంది చేరినట్టు తెలిపారు.

# ఇంధన ఎనర్జీ రంగంలో అద్భుతమైన అవకాశాలు

**త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రూపుదిద్దుకోనుంది**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**




**హైదరాబాద్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దేశంలో గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఇంధన ఎనర్జీ రంగంలో సరి కొత్త ఆవిష్కరణలతో అద్భుతమైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. శక్తికి ప్రతిరూపమైన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనర్జీ లీడర్‌షిప్ సదస్సు ఏర్పాటు చేయడం, అందులో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బొగ్గు, గనులు, పునరుత్పాదక శక్తి, క్రిటికల్ మినరల్స్ రంగాల్లో కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యల ఫలితంగా ప్రస్తుతం భారత్ అంతర్జాతీయ ఇంధన రంగంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రూపుదిద్దుకోనున్న నేపథ్యంలో మన ఎనర్జీ అవసరాలు భారీగా పెరగనున్నాయని అన్నారు. 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల దిశగా మన దేశాన్ని నడిపించే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, మౌలిక వసతుల కల్పన వేగతవంతం చేయడం, ఆత్మనిర్భరత సాధించడం, అంతర్జాతీయంగా ఎదిగేందుకు వీలుగా పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల రాజకీయ, భౌగోళిక పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఇంధన భద్రతా రంగంలో అవకాశాలుగా మలుచుకుంటున్నామని అన్నారు. స్థాపిత పునరుత్పాదక శక్తి సామర్థ్యం విషయంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో, వాయు పవన విద్యుత్‌లో నాలుగో స్థానంలో, సౌర విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉందని అన్నారు. 2014 నుంచి పునరుత్పాదక శక్తి ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిందని, దేశంలోని విద్యుత్ అవసరాల్లో సగం మేర శిలాజేతర ఇంధనాల నుంచే ఉత్పత్తి అవుతుందన్నారు. అయితే, ఇప్పటికీ బొగ్గు వంటి సంప్రదాయ మూలాధారాల నుంచే ఎక్కువ శాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా మన విద్యుత్ భద్రత విషయంలో బొగ్గు ప్రధాన పాత్ర పోషిస్తుందని, గతేడాది రికార్డు స్థాయిలో 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగిందన్నారు. 2030 నాటికి బొగ్గు డిమాండ్ 1.6 బిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. అందుకే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఇంధన రంగంలో సుస్థిరతను సాధించేందుకు పునరుత్పాదక శక్తి, క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిపై దృష్టి సారించాయన్నారు. ఇప్పటికే 1,900 మెగావాట్ల సోలార్, పవన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్థాపించామని, 2030 నాటికి 15 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కోల్ గ్యాసిఫికేషన్ మిషన్ ద్వారా 2030 నాటికి 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, భవిష్యత్తులో క్రిటికల్ మినరల్స్ అవసరం కూడా పెరగనుందని, ముఖ్యంగా లిథియం, నికెల్, కోబాల్ట్ అవసరాలు 2040 నాటికి భారీగా పెరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ద్వారా ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చి, క్రిటికల్ మినరల్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

# నేషనల్ హైవేల వెంట ఉన్న ఫారెస్టు భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు

**ఫెన్సింగ్ ఏర్పాటుతో తగ్గనున్న వన్యప్రాణుల మరణాలు**

**మొదటి దశలో ఎన్‌హెచ్ 43కి రెండు వైపుల ఫెన్సింగ్**

**ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 ,ప్రభాతవార్త:** అటవీ భూములకు సమీపంలో ఉన్న జాతీయ దారుల వెంట పెన్సింగ్ (కంచెలు) ఏర్పాటు చేయనున్నారు.అటవీ ప్రాంతం నుంచి వెళ్తున్న జాతీయ రహదారుల్లో చిరుత పులులతోపాటు జింకలు కోతులు,అడవి పందులు, ఎలుగుబంట్లు ఇలా పలు అంతువులు మేత, మంచినీరు, రాల కోసం తరచూ రోడ్లుదాటుతున్న నేపథ్యంలో ఆయా రోడ్లమీద వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని కొన్ని వన్యప్రాణాలు చనిపోతుండగా మరి కొన్ని గాయాలపాలువతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. దీంతో అడవి మధ్యలోనుంచి వెళ్లి సమీద నేషనల్ హైవేలకు ఇరువైపులా వన్యప్రాణుల రక్షణ కోసం కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతూ అటవీశాఖ అధికారులు నేషనల్ హైవే ఆఫ్ ఇండియా( ఏన్‌హెచ్ఐఏ) లేఖ కూడా ం రాశారు. దీనికి ఎన్‌హెచ్ఐఏ అధికారులు సానుకూలంగా స్పందించి ఫెన్సింగ్ ఏర్పాటుకు అంగీకరించారు.అంతే కాకుండా ఈ ఫెన్సింగ్ పనులకు టెండర్లను కూడా పిలిచారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించేందుకు ఎన్‌హెచ్ఐఏ ఏర్పాట్లు కూడా చేస్తోంది.మొదటి దశలో భాగంగా మెదక్,కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలు వెళ్లే ఎన్‌హెచ్ 43కి రెండువైపులా ఫెన్సింగ్ వేయనున్నారు.ఈ హైవేలో 5 నుంచి 10 కిలో మీటర్ల అటవీ భూమి ఉన్నట్లు గుర్తించారు.ఎన్‌హెచ్43 హైవే పైలట్ ప్రాజెక్టుగా కంచె పనులు ప్రారంభించనున్నారు.ఇక్కడ విజయవంతమైతే రాష్ట్రంలో కూడా అటవీ గుండా వెళ్ళే జాతీయ రహదారులలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.అవసరమైన చోట అండర్ పాస్‌లను కూడా ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా అటవీశాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు.రహదారికి ఇరువైపులా కదలికలు పెరగడంతో మేత, త్రాగునీరు, ఇతర అవసరాల కోసం తరచు రహదారులపైకి వస్తుండటంతో ప్రమాదాల బారిన పడుతున్నాయని అధికారులు గుర్తించారు. నేపథ్యంలో అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న హైవే రోడ్లకు రెండువైపులా కంచె ఏర్పాటు చేయనున్నారు.8 అడుగులు ఎత్తులో చైన్ లింకింగ్ పెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా జంతువులు వీటిని దూకడం సాధ్యపడదు.పెన్సింగ్‌ను దూకలేక అవి తిరిగి అటవీలోకి వెళ్ళిపోతాయని ఇక జంతువులు రోడ్డు మీదకు వచ్చే అవకాశం లేదని ఫారెస్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు.అంతే కాకుండా రోడ్లపై వన్యప్రాణి సంచారం తగ్గడంతో వాహనదారులు కూడా ఎటువంటి భయం లేకుండా ఈ రహదారుల వెంట ప్రయాణం చేయవచ్చు.వ్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో రాష్ట్రంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు,కవ్వాల్ టైగర్ రిజర్వులతో పాటు అటవీ ప్రాంతాల నుంచి పలు జాతీయ రోడ్లు, రాష్ట్ర రోడ్లు నిర్మించారు.శ్రీశైలం నుంచి మన్నూర్ వరకు జాతీయు సహదారి అమ్రాబాద్ పులుల అభయారణ్యం మధ్యనుంచి వెళ్తున్నది. మెదక్ నుంచి నర్సాపూర్ రోడ్డు , రామాయంపేట, నుంచి కామారెడ్డి,నిజామాబాద్ నుంచి నిర్మల్, నిర్మల్ నుంచి ఆదిలాబాద్,ఉట్నూరు నుంచి లక్సెటిపేట, ఉట్నూరు నుంచి ఖానాపూర్ ,వయా నిర్మల్, నాగార్జునాసాగర్ రోడ్డు అటవీ మార్గాల నుంచి వెళ్తున్నాయి. రోడ్లతో పాటు అడవుల మీదుగా రైల్వే లైన్లను, రోడ్లు దాటుతున్నప్పుడు కూడా వన్యప్రానులు తమ ప్రాణాలు కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో అటవీ ప్రాంతాల మీదుగా వెళ్ళే రైల్వే మార్గాల్లో అండర్ పాస్‌లను ఏర్పాటు చేయనున్నారు. 20 మీటర్ల వెడల్పు 3 నుంచి 4 మీటర్ల ఎత్తులో అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దీంతో వన్యప్రాణులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అంతే కాకుండా ఆయా మార్గాల్లో జంతువులు సులభంగా రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అటవీ ప్రాంతం నుంచి వెళ్ళే ప్రతీ హైవేలో ఎన్‌హెచ్ఐఏ అండర్ పాస్‌లు నిర్మిచనుంది.కాగా కొత్తగా నిర్మించే హైవేలలో ఫెన్సింగ్‌తో పాటు అండర్ పాస్‌లు కూడా నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే ఆసిఫాబాద్, మండలం రెబ్బన వద్ద ఒకటి వాంకిడి మండలం శివారు తెలంగాణ మహారాష్ట్ర బోర్డర్‌లో మరో అండర్ పాస్ నిర్మించారు.దీంతో ఇక్కడ చాలావరకు ప్రమాదాలు తగ్గినట్లు అధికారులు చెబుతున్నారు.త

### ఎవరినైనా ఉరితీస్తున్నారంటే తప్ప

# అత్యవసర విచారణకు తీసుకోను

## సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో బుధవారం ఉదయం ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ సీనియర్ న్యాయవాది తన క్లయింట్ పిటిషన్‌పై అత్యవసరంగా ఇదేరోజు విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయమూర్తి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశాలున్న జస్టిస్ సూర్యకాంత్‌ను కోరారు. దాంతో ఆయన వెంటనే స్పందించారు. సదరు న్యాయవాదిని ఉద్దేశించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థ భారీగా పనిభారాన్ని మోస్తోందని అన్నారు. తాము (న్యాయమూర్తులు) సరిపడా నిద్రకూడా పోవడం లేదు తెలుసా అని వ్యాఖ్యానించారు. 'ఎవరినైనా ఉరితీస్తున్నారంటే తప్ప మరే పిటిషన్‌ను కూడా నేను అదేరోజు విచారణకు స్వీకరించను. న్యాయమూర్తులు అవస్థలు మీకు అర్థంకావు. మేం రోజుకు ఎన్ని గంటలు నిద్రపోతున్నామో మీకు తెలుసా అని ప్రశ్నించారు. తన క్లయింట్‌కు సంబంధించిన ఇంటిని ఈరోజే వేలం వేస్తున్నారని, అతడి పిటిషన్‌పై ఈరోజే అత్యవసరంగా విచారణ జరపాలని ఓ సీనియర్ న్యాయవాది కోరడంతో జస్టిస్ సూర్యకాంత్‌పై వ్యాఖ్యలు చేశారు. ఎవరినైనా ఉరితీస్తున్నారంటే తప్ప మరే పిటిషన్‌ను కూడా తాను అదేరోజు విచారణకు స్వీకరించేది లేదని తేల్చిచెప్పారు. కాగా జస్టిస్ సూర్యకాంత్‌కు సీనియారిటీపరంగా సీజేఐ పదవికి దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు జనాల్లో ఆసక్తిరేపాయి.

# టెక్ హాబ్‌ను వేధిస్తున్న పీక్‌అవర్స్ ట్రాఫిక్ సమస్య

## సహకరించాలని విప్రోకు లేఖరాసిన సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 24:** టెక్ హబ్ బెంగళూరును వేధిస్తున్న అతిపెద్ద సమస్యల్లో ట్రాఫిక్ రద్దీ ప్రధానమైనది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌గా ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఈ తీవ్రమైన సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా కర్ణాటక ప్రభుత్వం ఒక వినూత్న ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. పరిమిత సంఖ్యలో వాహనాలను తమ క్యాంపస్ మీదుగా వెళ్లేందుకు అనుమతించాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రముఖ ఐటీ సంస్థ విప్రో వ్యవస్థాపక ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీకి లేఖ రాశారు. బెంగళూరు నగరంలో, ప్రత్యేకించి ఔటర్ రింగ్ రోడ్‌లోని ఇబ్లూర్ జంక్షన్ వద్ద పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ భరించలేని విధంగా ఉంటోందని సిద్ధరామయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ రద్దీ ప్రజల ప్రయాణ సమయాన్ని పెంచడమే కాకుండా, ఉత్పాదకతపై, జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి విప్రో అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సమస్యను అధిగమించేందుకు విప్రో సహకారం అవసరమని సీఎం కోరారు. "అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పరస్పర అంగీకారంతో కూడిన నిబంధనలకు లోబడి, విప్రో క్యాంపస్ ద్వారా పరిమిత వాహన రాకపోకలను అనుమతించే అవకాశాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ.సే) విభాగం

ఫారం-VII
(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19లోని సబ్ రూల్(1) మరియు నియమము 25లోని ఉప నియమము (1)ని అనుసరించి)

డిక్లరేషన్

జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి ఫైల్ నెం.: G1/126/2025 తేది: 18.09.2025
రెవిన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల ఫైల్ నెం.: E/183/2025 తేది: 26.08.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రాయికల్ గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి సుమారు విస్తీర్ణం (00-20) గుంటల పట్టా భూమి ప్రజా ప్రయోజనార్థమై ఈ దిగువ నిర్దిష్టపరచిన ప్రజోపయోగ నిమిత్తము, అనగా ప్యాకేజీ-1లోని ఆదిలాబాద్, కరీంనగర్ మరియు వరంగల్ PH డివిజన్ల పరిధిలోని AMRUT 2.0 కింద 30 ULB లలో నీటి సరఫరా ప్రాజెక్టులు & రాయికల్ మునిసిపాలిటీలో 250KL సంప్ మరియు పంప్ హౌస్ రూమ్‌తో పాటు 1600 KLELBR-కమ్-ELSR నిర్మాణ పనులకుగాను రాయికల్ గ్రామము యందు భూసేకరణ అవసరమున్నదని భావిస్తున్నారు.

సదరు భూసేకరణ చట్టంలోని సెక్షన్ 10ఎ(బి) క్రింద ఇవ్వబడిన అధికారాల అమలులో నీటి సరఫరా ప్రాజెక్టులలో భాగంగా AMRUT 2.0 కింద 30 ULB లలో నీటి సరఫరా చేయుటకు రాయికల్ మునిసిపాలిటీ పరిధిలో 250KL సంప్ మరియు పంప్ హౌస్ రూమ్‌తో పాటు 1600 KLELBR-కమ్-ELSR నిర్మాణ పనులకు భూసేకరణ చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013)లోని చాప్టర్-II మరియు III లలోని నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వబడింది. కాబట్టి ప్రస్తుత భూసేకరణకు భూసేకరణ చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని చాప్టర్-II మరియు III లలోని నిబంధనల విధానాన్ని అనుసరించవలసిన అవసరంలేదు.

షెడ్యూలు

గ్రామం : రాయికల్ మండలం : రాయికల్ జిల్లా : జగిత్యాల

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూమి వివరణ (పట్టా/ప్రభుత్వము) | భూమి స్వభావము | భూసేకరణ చేయు విస్తీర్ణము | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/పట్టాదారు | దిశలు ఉ | ద | తూ | ప | కట్టడాలు/చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 988/2/1/3/1 | పట్టా | మెట్ట | 0.0666 | కూర్మ మల్లారెడ్డి తండ్రి: గంగారాం | 987 | 989 | 1052 | 1050 | లేవు |
| 2 | 988/2/1/2/1/1 | పట్టా | మెట్ట | 0.0666 | కూర్మ నారాయణ రెడ్డి తండ్రి: గంగారాం | 987 | 989 | 1052 | 1050 | లేవు |
| 3 | 988/2/1/1/1/1 | పట్టా | మెట్ట | 0.0666 | కూర్మ ప్రేమ్ రెడ్డి తండ్రి: రాజేందర్ | 987 | 989 | 1052 | 1050 | లేవు |
| | మొత్తం విస్తీర్ణం | | | 0.20 | | | | | | |

ప్రతిపాదిత భూసేకరణ చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013)లోని సెక్షన్ 15(1) అంశాలపై భూసేకరణపై ఆసక్తిగల వ్యక్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాధి కల్పన వర్తించదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలో భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల వారి కార్యాలయములలో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉంచనైనది.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల
సం/- అదనపు కలెక్టర్, జగిత్యాల
సం/- జిల్లా కలెక్టర్, జగిత్యాల

DIPR RO.NO: 643/LA/PP/Advt/Pub/2025-26

# మావోయిస్టులపై మరిన్ని దాడులకు ఛత్తీస్‌గఢ్‌కు అదనపు బలగాలు

**లొంగుబాట్లను పెంచేందుకు మాజీ నక్సల్స్ సేవలను వాడుకోవాలని నిర్ణయం**



**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** దేశంలో వచ్చే ఏడాది మార్చి 31వ నాటికి మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు తగినట్లుగా నక్సలైట్లకు పట్టున్న ఛత్తీస్‌ఘడ్‌కు మరిన్ని పారా మిలటరీ బలగాలను పంపాలని నిర్ణయించింది. ఇందుకోసం కాశ్మీర్ సహా ఉత్తరాది రాష్ట్రాలలో వున్న సిఆర్‌పిఎఫ్ బలగాల నుంచి 70 శాతం బలగాలను ఛత్తీస్‌ఘడ్‌కు పంపాలని కేంద్రం నిర్ణయించింది. ఇదే సమయంలో నక్సలైట్ల లొంగుబాట్లను మరింతగా పెంచాలని. ఇందుకోసం మాజీ మిలిటెంట్ల సేవలను వాడుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు కేంద్రం ఆదేశించిం దని సమాచారం. ప్రస్తుతానికి ఒక్క ఛత్తీస్‌ఘడ్‌లోనే నక్సలైట్ల ప్రభావం వుండగా మహారాష్ట్ర, ఒడిషా, ఝార్ఖండ్‌లో కొంతమేర వుందని నిఘా వర్గాలు కేంద్రానికి నివేదికలు పంపాయి. ఈ మూడు రాష్ట్రాల పోలీసులను అప్రమత్తం చేయడంతో పాటు ఛత్తీస్‌ఘడ్‌లో భారీగా సాయుధ ఆపరేషన్లను పెంచాలని కేంద్రం ఆదేశించింది.

నక్సల్స్ విముక్త భారత్ కోసం కేంద్రం చివరి వ్యూహాన్ని పక్కాగా అమలు చేసేందుకు పావులు కదుపుతోంది. నక్సల్స్ ఖిల్లా అబూజ్‌మడ్‌ను ఇప్పటికే 70 శాతం స్వాధీనం చేసుకోగా మిగతా 30 శాతం ప్రాంతాన్ని వచ్చే ఏడాది మార్చి 31వ కల్లా తమ అదుపులోకి తీసుకునేందుకు భారీగా పారా మిలటరీ బలగాలను మోహరించసాగింది. మావోయిస్టుల కోసం ఓవైపు భారీగా కూంబింగ్ చేస్తూనే మరోవైపు లొంగుబాట్లను కేంద్రం ప్రోత్సహి స్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఓవైపు వరుస ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు అగ్ర నాయకులు హతమవుతుండగా మరోవైపు పదుల సంఖ్యలో నక్సలైట్లు పోలీసులకు లొంగిపోతున్నారు. బుధవారం నాడు ఏకంగా 74 మంది నక్సలైట్లు ఆయుధాలతో ఛత్తీస్‌ఘడ్‌లోని దంతేవాడ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇంత భారీ సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోవడం ఇదే తొలిసారి. నాలుగు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రా రెడ్డి, కదారి సత్యనారాయణ రెడ్డిలతో పాటు మరో ముగ్గురు ముఖ్య నేతలు మరణించారు. ఓ వైపు లొంగుబాట్లు పెరిగిపోవడం ఇంకోవైపు ముఖ్య నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణిస్తుండడం మావోయిస్టు పార్టీని కోలుకోలేని దెబ్బ తీస్తోంది. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ ముఖ్యనేత కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ అలియాస్ మల్లోజుల వేణుగోపాల్ రావు పార్టీకి రాసిన లేఖ తీవ్ర కలకలం రేపింది. మావోయిస్టు పార్టీ ఆయుధాలు వీడాలని, కేంద్రంతో చర్చలు జరపాలని లేఖ విడుదల చేయడం సంచలనం రేపింది. అభయ్ లేఖను మావోయిస్టు పార్టీ తప్పుపట్టడంతో పాటు ఆయనను ద్రోహిగా ప్రకటించింది. అభయ్ వెంటనే ఆయుధాలను పార్టీకి అప్పగించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అభయ్ పోలీసులకు లొంగిపోవాలని నిర్ణయించి ఇలాంటి ప్రకటన చేస్తున్నారని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ విమర్శించింది. అయితే మావోయిస్టు పార్టీ ప్రకటనను ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర పోలీసులు ఖండించారు. అభయ్ తమతో టచ్‌లో వున్నాడనడం నిజం కా దని, అది వారి అంతర్గత సమస్యగా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు చెబుతున్నారు. మావోయిస్టులు మారిన పరిస్థితుల్లో ఆయుధాలను విడనాడి. పోరుబాట ను విడిచి జనజీవన స్రవంతిలో కలవాలని, మొండిగా ముందుకు వెళితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వుంటుందని హెచ్చరించారు.

**తెలంగాణ పోలీసులతో టచ్‌లో వున్న కొందరు మావోయిస్టు ముఖ్య నేతలు...?:** ఇదిలావుండగా మావోయిస్టు పార్టీకి చెందిన కొందరు ముఖ్య నేతలు తెలంగాణ పోలీసులతో లొంగిపోయేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. పది రోజుల క్రితం ఆ పార్టీకి చెందిన ముఖ్య మహిళా నేత సుజాత (దివంగత మావోయిస్టు అగ్ర నాయకుడు మల్లోజుల కోటేశ్వరరా వు అలియాస్ కిషన్ జీ సతిమణి) లొంగిపోవడం తెలిసిందే. సుజాత బాటలోనే మరో ఐదారుగురు తెలంగాణ పోలీసులకు లొంగిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం తెలిసిందే. వీరిద్వారా కొందరు ముఖ్య నేతలను లొంగిపోయేలా రాష్ట్ర పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.


# తెర

## బ్లాక్‌ఫర్రీ లుక్



ఆలియా స్టార్ రేంజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాపులర్ బ్రాండ్లలో తన ఇమేజ్‌ని అమాంతం పెంచిందని చెప్పాలి. ఆలియాభట్ నేటి జెన్ జెడ్‌లో స్ఫూర్తివంతమైన నటి. కెరీర్ ప్రారంభించిన అతి తక్కువ సమయంలోనే సూపర్ స్టార్‌గా తనను తాను ఆవిష్కరించుకున్న మేటి కథానాయిక. ఆర్.ఆర్.ఆర్ తర్వాత వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తూ దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్‌ని ఆస్వాధిస్తోంది. ఆలియా స్టార్ రేంజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాపులర్ బ్రాండ్లలో తన ఇమేజ్‌ని అమాంతం పెంచిందని చెప్పాలి. ప్రఖ్యాత గూచీ బ్రాండ్ ఆలియాను అంబాసిడర్‌గా ఎంపిక చేసుకుంది అంటే అర్థం చేసుకోవచ్చు. గూచీ ఇప్పుడు ది టైగర్ పేరుతో కొత్త కలెక్షన్స్‌ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతోంది. సమ్మర్ 2026 కలెక్షన్‌ను ఆవిష్కరణకు ముందు ఆలియా మునుపటి స్పెషల్ లుక్‌ని రివీల్ చేసింది. ఇది మిలన్ ఫ్యాషన్ వీక్ 2025లో అద్భుతంగా కనిపించిన లేస్ అండ్ శాటిన్ స్లిప్ డ్రెస్ ..లాంగ్ కోట్ లుక్. ఆలియా గ్లోబల్ స్టైల్ ఐకాన్‌గా ఎందుకు రాజ్యమేలుతోందో ఈ ఫోటోగ్రాఫ్ అర్థమయ్యేలా చెబుతోంది. ట్విస్ట్ ఏంటంటే? ఆలియా భట్ బ్లాక్‌ఫర్రీ లుక్ ఇంటర్నెట్‌లో టాప్ ట్రెండ్స్‌లోకి దూసుకెళ్లింది. అలాగే ఆలియా అంతర్జాతీయ పాప్ స్టార్లతో కలిసి ఉన్న ఫోటోలు కూడా ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. గూచీ బ్రాండ్ ప్రచార కార్యక్రమంలో ఇతర తారలు డెమి మూర్, గ్వినేత్ పాల్ట్రో, సెరెనా విలియమ్స్, కెండాల్ జెన్నర్ తదితరులు ఉన్నారు. గంగూభాయి కథియావాడి లో వేశ్య పాత్రలో నటించిన ఆలియా ప్రస్తుతం సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలోని లవ్ అండ్ వార్‌లో నటిస్తోంది. ఈ చిత్రంలో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలను పోషిస్తున్నారు.

## ఆంధ్ర నుంచి అమెరికా వరకూ ఓజీ నామస్మరణమే



నటి జ్యోతి రాయ్










పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం ఓజీ మరికొన్ని గంటల్లో విడుదల అవుతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరుకుంది. యాక్షన్ ప్యాక్డ్ గ్యాంగ్‌స్టర్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఓజీ మానియా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారందరినీ ఓ ఊపు ఊపేస్తోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అంతా ఓజీ నామస్మరణమే చేస్తున్నారు. తాజాగా ఈ జాబితాలో దిల్ రాజు బ్రదర్స్ సైతం చేరి మరింత క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు.

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ మా ప్రయాణంలో తోడుగా, ఇన్నేళ్లూ మాకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారు. అతనితో ప్రతి చిత్రం నిజంగా గుర్తుండిపోతుంది ఇప్పుడు ఓజీ అనే ఈ భారీ తుఫానులో మేము కూడా అంతర్భాగం అని చెప్పుకోవడానికి సంతోషిస్తున్నాము అంటూ పవన్ కళ్యాణ్‌కి పెద్ద అభిమాని అయిన ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఓజీ మెర్చండైజ్ ధరించి మీ వెంటే మేము అంటు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు సీరియల్ నటి జ్యోతి రాయ్ ఓజీ టీ షర్ట్ ధరించి నెట్టింట హాట్ ఫొటో షూట్ షేర్ చేసింది. బ్లూ జీన్స్, వైట్ టీ షర్ట్ ధరించి.. టీ షర్ట్ ముందు భాగంలో ఓజీ ప్రింట్ చేయించి ఫొటోలకు ఫోజులిచ్చారు. అంతేకాదు పవన్ స్టైల్లో చేతిలో కత్తి పట్టుకొని కుర్రాళ్లను ఫిదా చేసింది. ఓజీ టీ షర్ట్‌లో జ్యోతి రాయ్ స్టన్నింగ్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఫొటోలను జ్యోతి రాయ్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఓజీ చూసేందుకు వేచి ఉండలేకపోతున్నాను అంటూ క్యాప్షన్ జోడించింది.

**విజయవాడలో ఆల్‌టైమ్ రికార్డ్**

విజయవాడలోని 8 సింగిల్ స్క్రీన్ థియేటర్లలో 4286 టికెట్లు పూర్తిగా అమ్ముడై రూ. 42.64 లక్షల వసూళ్లు సాధించాయి. ఇది విజయవాడ హిస్టరీలోనే ప్రీమియర్ షోస్ ద్వారా వచ్చిన ఆల్ టైమ్ రికార్డ్ అని చెబుతున్నారు. ఇక చుట్టుపక్కల ప్రాంతాలతో కలిపి మొత్తం 64 ప్రీమియర్ షోలు వేయనుండగా, కేవలం ప్రీమియర్స్ నుంచే రూ.1.60 కోట్ల గ్రాస్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ అంచనా వేస్తున్నాయి. సుజీత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పవన్ ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, సింగిల్స్, ట్రైలర్ ఒకదానికి మించి ఉండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఎ సర్టిఫికెట్ జారీచేసింది. పవన్ కెరీర్లోనే హయ్యస్ట్ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిన చిత్రంగా ఇప్పటికే రికార్డు క్రియేట్ చేసిన ఓజీ విడుదల తర్వాత ఇంకెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రా నుంచి అమెరికా వరకు ఓజీ ఫీవర్‌తో ప్రేక్షకులు ఊగిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం రాత్రి ప్రీమియర్ షోలు వేశారు. ఈ టిక్కెట్లు ఏపీలో రూ.1000, తెలంగాణలో రూ.800 ఛార్జ్ చేస్తున్నారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ సినిమా అందరికంటే ముందు చూడాలని ఫ్యాన్స్ ఉత్సాహంగా కనబరుస్తుండటంతో టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. ఇప్పటికే సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ సూపర్ గా సేల్ అయ్యాయి. ట్రేడ్ వెబ్‌సైట్ నివేదిక ప్రకారం, ఓజీ సినిమా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ. 75 కోట్లు వసూలు చేసింది. ఇందులో భారతదేశంలో రూ. 45 కోట్లు, విదేశాల్లో రూ. 30 కోట్లు వచ్చాయి. ఓజి సినిమా పవన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ ఇచ్చే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. పవన్ గత సినిమా హరిహర వీరమల్లు మొదటి రోజే రూ. 67 కోట్లు రాబట్టగా, ఓజి మాత్రం ఆ రికార్డును తేలికగా బ్రేక్ చేయబోతోంది. మొత్తంగా ఓపెనింగ్ డే కలెక్షన్లు రూ. 150 కోట్ల వరకు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి.

## టాలీవుడ్ టాప్ ఎవరు?

ఇండస్ట్రీ అనేది ఒక చదరంగం. ఇక్కడ ఎప్పటికప్పుడు పావులు కదులుతూనే ఉన్నాయి. కింగ్ అయినా.. క్వీన్ అయినా ఎక్కువ రోజులు అదే స్థానంలో ఉండరు. ఎవరి అదృష్టం బావుంటే వారు ఆ స్థానాలకు వెళ్తారు. ఇక్కడ ఎప్పుడూ నంబర్ గేమ్స్ సాగుతూనే ఉంటాయి... ప్రస్తుతం తెలుగు సినిమారంగంలో టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్ ఎవరు అనే చర్చ మొదలైంది. ఒకప్పుడు టాలీవుడ్ ఎలా ఉండేది అంటే.. టాప్ హీరోయిన్స్ ఒకపక్క ఉంటే.. కొత్త హీరోయిన్స్ అందరూ ఒక పక్క ఉండేవారు. అనుష్క, పూజా హెగ్డే, రశ్మిక, సమంత, శ్రుతిహాసన్, కాజల్, త్రిష, తమన్నా.. ఇలా ప్రతి ఒక్కరు స్టార్ హీరోల సరసన నటిస్తూ బిజీగా ఉండేవారు. ఇందులో నెంబర్ వన్‌గా అనుష్క ఉండేది. ఆ తరువాత శ్రుతి హాసన్.. సమంత, కాజల్.. ఇలా ఒక్కోసారి ఒక్కొక్కరు ఉండేవారు. కానీ, మిగతావాళ్ళు కూడా నెంబర్ వన్ పొజిషన్‌కి తగ్గట్టే విజయాలను అందుకొని గట్టి పోటీ ఇచ్చేవారు. ఇప్పుడు ఇండస్ట్రీ అలా లేదు. వీరందరూ సీనియర్ హీరోయిన్స్ అయిపోయారు. కొందరు సినిమాలు చేయడం ఆపేశారు. ఇంకొందరు పరాజయాల పరంపరను కొనసాగిస్తున్నారు. కానీ, ఇప్పటికీ టాప్ హీరోయిన్‌గా కొనసాగుతుంది మాత్రం రశ్మికనే. రశ్మిక నటించిన తెలుగు చిత్రాల ఘనవిజయాలు.





ఆమె అందుకుంటున్న పారితోషికం, ఉత్తరాదిన సైతం తనదైన బాణీ పలికిస్తోన్న వైన, ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే రశ్మిక కాక వేరెవ్వరూ లేరని ఇట్టే తెలిసిపోతుంది... టాలీవుడ్ టాప్ హీరోయిన్ అంటే రశ్మికనే అని అందరూ అంగీకరిస్తున్నారు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర.. ఇలా అమ్మడు నటించిన ప్రతి సినిమా సూపర్ హిట్. తెలుగు, హిందీ భాషల్లో మకుటం లేని మహారాణిగా మారింది రశ్మిక. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకోకుండా.. తన కెరీర్‌కు ఏది ఉపయోగపడుతుందో అది మాత్రమే ఎంచుకొని టాలీవుడ్ నెంబర్ వన్ హీరోయిన్‌గా మారింది రశ్మిక. ఇక టాలీవుడ్ టాప్ హీరోయిన్ చర్చలో చివరికి రశ్మిక పేరు రావడంతో అయ్యా.. అమ్మడిని కొట్టేవారు టాలీవుడ్ లోనే లేరా అని నెటిజన్స్ నోర్లు నొక్కుకుంటున్నారు. ప్రస్తుతం రశ్మిక నటిస్తోన్న లేడీ ఓరియెంటెడ్ మూవీ ద గర్ల్ ఫ్రెండ్ వైపు సినీ ఫ్యాన్స్ చూపు సాగుతోంది. ఈ సినిమా బంపర్ హిట్ ఖాయమని అంటున్నారు. ఇక బాలీవుడ్‌లో థామా, కాక్ టెయిల్ మూవీస్‌లోనూ రశ్మిక తనదైన బాణీ పలికించబోతోంది. ఈ సినిమాలు అనుకున్నట్టు విజయం సాధిస్తే టాలీవుడ్‌లో ఏంటి ఏకంగా ఆల్ ఇండియా నంబర్ వన్ హీరోయిన్ గానూ రశ్మిక సాగినా ఆశ్చర్యపోనక్కరలేదు.

## జైలర్ 2కి స్పెషల్ రోల్



సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ జైలర్ 2 సినిమాపై అభిమానుల్లో భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. 2023లో వచ్చిన జైలర్ సినిమా మంచి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, రజనీకి మళ్లీ మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదే సక్సెస్‌ను కొనసాగించేందుకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సీక్వెల్ తెరకెక్కుతోంది. తాజాగా ఓ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన రజనీకాంత్, జైలర్ 2ను 2026 జూన్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. షూటింగ్ చాలా బాగా జరుగుతోంది' అని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రంలో మలయాళ లెజెండ్ మోహన్‌లాల్, కన్నడ పవర్ స్టార్ శివరాజ్‌కుమార్ పాత్రలు కొనసాగించనున్నారని సమాచారం. ఇక తమిళ సినిమానే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగేందుకు, టాలీవుడ్ మాస్ గాడ్ నందమూరి బాలకృష్ణ కూడా ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ అధినేత కలానిధి మారన్ నిర్మిస్తుండగా, సంగీతాన్ని మళ్లీ అనిరుధ్ రవిచంద్రన్ అందిస్తున్నారు.

ఫస్ట్ పార్ట్‌లో అనిరుధ్ ఇచ్చిన బీజీఎమ్ సాంగ్స్ ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అదే స్థాయి మ్యూజిక్ మళ్లీ జరగొచ్చని అభిమానులు భావిస్తున్నారు.

ఫస్ట్ పార్ట్ చూసిన ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టే, జైలర్ 2లో మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్స్ మరింత హై లెవెల్‌లో ఉంటాయట. దీంతో ఈ సినిమా కూడా ఇండస్ట్రీ హిట్ అవ్వడం ఖాయం అనే బలమైన నమ్మకంతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

## దీపావళి కానుకగా ఎర్రచీర



సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించిన సినిమా ఎర్రచీర. సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్రను పోషించిన సినిమా ఇది. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఎట్టకేలకు దీపావళి కానుకగా అక్టోబర్ 10న విడుదల కాబోతోంది. ఇటీవల ఈ సినిమా బిజినెస్ షో చూసిన పంపిణీ దారులంతా మూవీపై పాజిటివ్ ఒపీని యర్ వెలిబుచ్చారని, డివోషనల్ టచ్ ఉన్న ఈ సినిమాను దీపా వళికి విడుదల చేయడం సబబుగా ఉంటుందని చెప్పడంతో అక్టోబర్ 10న విడుదల చేయ బోతున్నామని సుమన్ బాబు చెప్పారు.

ఇటీవలే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుందని, ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ఎర్రచీరకు హైలైట్‌గా నిలుస్తాయని సుమన్ బాబు తెలిపారు. సినిమా విడుదలలో జాప్యం జరిగినా కంటెంట్ ఫ్రెష్‌గా ఉంటుందని, హారర్ బ్యాక్ డ్రాప్‌లో మదర్ సెంటిమెంట్‌తో తీసిన ఈ లేడీ ఓరియేంటెడ్ సినిమా అందరినీ ఆకట్టుకుం టుందని ఆయన అన్నారు. ఎర్ర చీర ప్రమో షన్స్‌లో భాగంగా హరిహర వీరమల్లు డైరెక్టర్ జ్యోతి కృష్ణను కలిసి సినిమా ట్రైలర్‌ను చూపించారు. ఎర్ర చీర ట్రైలర్ చాలా బాగుందని, అందరూ థియేటర్లలలో చూడాలని జ్యోతికృష్ణ కోరారు.

## ముప్పై లక్షల వాచ్‌తో మునుపటి సమంత



ఫ్యాన్స్ ఫిదా! మునపటి స మంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్‌గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. సమంత రూత్ ప్రభు.. ఏమాయ చేసావే సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతోంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్‌ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్‌లో సమంత క్యూట్ లుక్‌కి చాలా మంది ఫిదా అవుతున్నారు. అసలు కథ ఇదే! మునపటి సమంత అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒకప్పుడు సమంత చాలా క్యూట్‌గా ఉండేది. కానీ మయోసైటిస్ వల్ల సమంత శరీరం మొత్తం బలహీనంగా మారిపోయి మొహమంతా వాడిపోయినట్లుగా కనిపించింది. కానీ ఇప్పుడిప్పుడే మళ్ళీ తన అందంపై కాన్సంట్రేట్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫొటోస్‌తో సమంత మునపటి లుక్ లోకి మారిపోయింది అని కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్.

## గుర్తుండేలా 100వ సినిమా

అక్కినేని నాగార్జున టాలీవుడ్‌లో ఓ మల్టీ టాలెంటెడ్ హీరో.. తెలుగు హీరోల్లో ఎవరూ చేయని ఎన్నో సాహసాలు చేశాడు. రొమాంటిక్ పాత్రల నుంచి యాక్షన్ రోల్స్ వరకూ, భావోద్వేగ సన్నివేశాల నుంచి ఆధ్యాత్మిక కథల వరకూ, ఆయన ప్రతి రకమైన సినిమాలో తనదైన ముద్ర వేశారు. నటుడిగానే కాకుండా.. నిర్మాతగా, టీవీ షోలతో అభిమానులను అలరిస్తూ తెలుగు సినిమా, కింగ్ సంచలనం సృష్టిస్తున్నాడు. అలాంటి వెర్సటైల్ స్టార్.. ఓ అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నాడు. నాగార్జున అతి త్వరలో 100వ సినిమా మైలు రాయికి చేరుకోబోతున్నాడు. ఈ మూవీతో



చరిత్ర సృష్టించడానికి రెడీ అవుతున్నాడు. కెరీర్ లో మైలు రాయిగా నిలవబోతున్న ఈ సినిమాకు అంతే మెమోరేబుల్‌గా ఉండేలా చూసుకోబోతున్నాడు. ఇంటర్నల్ టాక్ ప్రకారం.. ఈ స్పెషల్ 100వ సినిమాకు ప్రముఖ తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. కార్తీక్.. కోలీవుడ్‌లో ఓ స్పెషల్ ఇమేజ్ ఉన్న డైరెక్టర్. తనదైన విభిన్నమైన కథలు, ఆసక్తికరమైన కథనంతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటారు. ఈ సినిమా గురించి త్వరలో అధికారిక ప్రకటన రానుంది. కాంబో గురించి తెలిసిన ఫ్యాన్స్ ఎగ్జయిట్ గా ఫీల్ అవుతున్నాడు. నాగార్జున ఈ చిత్రాన్ని 2026 మేలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. 100వ సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## సృజనాత్మక స్వేచ్ఛ ఇచ్చారు




జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద చోళ చక్రవర్తి నిర్మిస్తున్న చిత్రం ద్రౌపది 2. తమిళతెలుగు ద్విభాషా చిత్రంగా రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌కి మోహన్.జి దర్శకత్వం వహించారు. ఈ మూవీలో రిచర్డ్ రిషి ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన షూటింగ్ బుధవారంతో ముగిసింది. ఈ మేరకు దర్శక, నిర్మాతలు సినిమా గురించి కొన్ని విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ..దర్శకుడు ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసినా, చివరికి నిర్మాత సపోర్ట్, మద్దతుతోనే షూటింగ్‌ను పూర్తి చేయగలం. చిత్రీకరణమైన సమయంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా నిర్మాత చోళ చక్రవర్తి ఇచ్చిన సపోర్ట్‌తోనే చిత్రీకరణను పూర్తి చేయగలిగాను. ఆయనకు ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ, సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం. సృజనాత్మక స్వేచ్ఛను ఇవ్వడంతో ఈ మూవీని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించానని అనుకుంటున్నాన్న అని అన్నారు.

## పంజాగుట్టలో కాన్‌ఫ్లెక్స్ సినిమాస్



హైదరబాద్‌లోని పంజాగుట్ట ఏరియాలోని నాగార్జున సర్కిల్ లో ఓ లగ్జరీ మల్టీఫ్లెక్స్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. విజ్రాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి భాగస్వామ్యంలో నిర్మించిన కాన్‌ఫ్లెక్స్ సినిమాస్ లగ్జరి యన్ థియేటర్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, ఎస్. రాధాకృష్ణ (చినబాబు), నిర్మాత నాగవంశీ, ప్రణీత్ గ్రూప్ ఎండీ నరేంద్ర కామ రాజు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ..తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ..కాన్‌ఫ్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్‌ను నిర్మించిన విజ్రాన్ యార్లగడ్డ, హర్ష కొత్తపల్లి, సుజిత్ రెడ్డి గోలి అభినందనలు. ఈ థియేటర్ చాలా బాగుంది. ప్రతీ ఒక్కరూ ఒక్కసారైనా ఈ మల్టీఫ్లెక్స్‌ను సందర్శించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి సినీ హీరో సిద్ధు, నిర్మాతలు చినబాబు, నాగవంశీ గార్లు రావడం ఆనందంగా ఉంది అని అన్నారు. ..స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. కాన్‌ఫ్లెక్స్ సినిమాస్ లగ్జరియన్ థియేటర్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు థాంక్స్. థియేటర్ చాలా బాగుంది. స్క్రీన్ చాలా నచ్చింది. ఈ రోజు ఇక్కడికి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ..విజ్రాన్ యార్లగడ్డ మాట్లాడుతూ ఆడియెన్స్‌కి లగ్జరీ సీటింగ్, అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించాలని ఈ థియేటర్‌ను ప్రారంభించాం. మూడు స్క్రీన్లలో కలిపి 171 సీటింగ్ కెపాసిటీ ఉంటుందన్నారు.

## పోలీస్ అవతారంలో మాస్ జాతర



మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న అతి పెద్ద మాస్ ఎంటర్‌టైనర్ మాస్ జాతర సినిమాపై ఇప్పటి వరకు పలు ఊహాగానాలు కొనసాగుతున్న తరుణంలో, నిర్మాత నాగ వంశీ ఒక క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాకి సంబంధించి రిలీజ్ డేట్‌ను అక్టోబర్ 2, 2025న ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమా మొదటగా 2025 ఆగస్టు 27న విడుదల కావలసి ఉంది. కానీ పరిస్థితుల దృష్ట్యా విడుదలను వాయిదా వేయాల్సి వచ్చింది. అయితే తాజా ప్రకటనతో మళ్లీ సినిమాపై హైప్ మొదలైంది. నిర్మాతలు సినిమా రిలీజ్ డేట్ తెలియజేసిన వెంటనే బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ ఉంటాయని తెలిపారు. ఈ చిత్రంలో రవితేజ మళ్లీ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. గతంలో క్రాక్, విక్రమార్కుడు, వాల్తేరు వీరయ్య వంటి చిత్రాల్లో పోలీస్ రోల్స్‌తో అభిమానులను మెప్పించిన రవితేజ, ఈసారి మాస్ జాతరలో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భాను భోగరపు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇందులో రవితేజ తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా భీమ్స్ సిసిరోలియో పని చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలను పెంచింది. ఇటీవల రవితేజ చేసిన రావణాసుర, ఈగల్, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, ఈ సినిమా విజయం కోసం అభిమానులు, చిత్రబృందం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, రవితేజ తాజాగా థియేటర్ రంగంలోకి అడుగుపెట్టి, హైదరాబాద్ వనస్థలిపురంలో ఆర్ట్ సినిమాస్ పేరుతో థియేటర్ ప్రారంభించారు. ఇందులో ఇపిఐక్యూ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్, 4కె వీడియో క్వాలిటీ వంటి ఫీచర్లు ఉండడం విశేషం.

# పదేళ్లు నిండకుండానే ఎన్నో రికార్డులు



జెన్ ఆల్ఫా తరం వారు టెక్నాలజీని ఉపయోగించడంలోనే కాదు.. రికార్డులు సృష్టించడంలోనూ ముందుంటున్నారు. పట్టుమని పదేళ్లు నిండకుండానే చాలామంది పలు రంగాల్లో రికార్డులు సృష్టిస్తున్నారు. భారత సంతతికి చెందిన యుకె చిన్నారి బోధనా శివానందన్ ఈ కోవకే చెందుతుంది. చదరంగంలో అద్భుతాలు సృష్టిస్తోన్న ఈ చిన్నారి పదేళ్ల వయసులోనే ఓ గ్రాండ్‌మాస్టస్ ఓడించింది. తద్వారా చిన్న వయసులోనే గ్రాండ్ మాస్టర్‌ని ఓడించి ఘనత దక్కించుకుంది. ఈ నేపథ్యంలో బోధన గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

ఆసక్తిగా గమనించడంతో.. బోధన తండ్రి శివానందని తమిళనాడులోని తిరుచ్చి. ఉద్యోగరీత్యా లండన్ వెళ్లిన ఆయన.. అక్కడే ఉంటున్నారు. ఓ రోజు తన స్నేహితుడు ఇండియాకు తిరిగి వస్తుండడంతో అతని వస్తువులు శివానందన్‌కు ఇచ్చారట. అందులో చెస్‌బోర్డ్ కూడా ఉంది. ఆ చెస్ బోర్డ్‌ని ఐదేళ్ల బోదన ఆసక్తిగా గమనించంతో తనకున్న అవగాహనతో ఆట నియామాలు వివరంచారట. అలా యూట్యూబ్‌ల్లో చెస్‌కు సంబంధించిన వీడియోలు చూపించారట. ఈ క్రమంలో చదరంగంలో ఆన్‌లైన్‌లో పలువురితో చెస్ ఆడి, విజయాలను నమోదు చేయడంతో బోధనను స్థానిక చెస్ క్లబ్‌లో చేర్పించారు.

**చిన్న వయసులోనే...** చెస్ క్లబ్‌లో చేరాక బోధన మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఆ తర్వాత వివిధ బోర్నమెంట్లలో పాల్గొని పలు విజయాలు సాధించిన ఈ చిన్నారి. పెద్ద విజయాన్ని టైటిల్‌ని సొంతం చేసుకుంది. తద్వారా పాతికేళ్ల తర్వాత ఇంగ్లాండ్‌కు ప్రపంచచెస్ ఛాంపియన్ టైటిల్ అందించిన ఘనతను దక్కించుకుంది. అంతేకాదు.. ఈ ఛాంపియణన్‌షిప్ మూడు కేటగిరీ (క్లాసికల్, ర్యాపిడ్, బ్లిట్జ్)ల్లోనూ బంగారు పతాకాన్ని దక్కించుకోవడం మరో విశేషం. గతేడాది మహిళల జుట్టులో చోటు దక్కించుకున్న బోధన.. బుడాపెస్ట్‌లో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొంది. తద్వారా ఇంగ్లాండ్ తరఫున అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్న పిన్నవయస్కురాలిగా నిలిచింది. అదే ఏడాది రెండుసార్లు రొమేనియా చెస్ ఛాంపియన్, గ్రాండ్‌మాస్టర్‌తో జరిగిన మ్యాచ్‌ని డ్రాగా ముగించింది. తద్వారా గ్రాండ్‌మాస్టర్‌తో ఓటమి తప్పించుకుననన పిన్నవయస్కురాలిగా మరో ఘనత సాధించింది. ఇటీవలే 'బ్రిటిస్ చెస్ ఛాంపియన్‌షిప్స్'లో 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్‌ని ఓడించి పిన్నవయస్కురాలిగా మరో ఘనతను తన ఖాతాలో చేర్చుకుంది. అలాగే ఈ విజయంతో 'ఉమన్ ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ని కూడా సొంతం చేసుకుంది.

**ప్రాక్టీస్ ఇలా...**

చిన్న వయసులోనే చదరంగంలో అద్భుతాలు సృష్టిస్తోన్న బోధన.. ఎక్కువ సమయం స్కూల్‌లోనే గడుపుతుందని ఆమె తండ్రి శివానందన్ చెబుతున్నారు. భారత్‌లో లాగా అథ్లెట్లు స్కూల్‌ని స్కిప్ చేసే అవకాశం ఇక్కడ ఉండదు. తను ఉదయం 8 గంటలకు వెళితే తిరిగి సాయంత్రం 4 గంటలకు ఇంటికి వస్తుంది. ఓ గంట పాటు చెస్ ప్రాక్టీస్ చేస్తుంది. వారాంతాల్లో మాత్రం ఎక్కువ సమయం సాధన చేస్తుంది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించడానికి తను చాలా దూరంలో ఉంది. చిన్న వయసులోనే పెద్ద విజయాలను నమోదు చేస్తుండడంతో చాలామంది బోధనను అభినందిస్తున్నారు. అయితే మేము మాత్రం సాధారణ అమ్మాయిగానే చేస్తుంటాం. ఎందుకంటే విజయం గర్వం దరిచేరితే తను నష్టపోయే అవకాశం ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.



**రిషిని కలిసి..** బోధనకు పియానో ప్లే చేయడం కూడా వచ్చట. ఒకానొక సమయంలో చెస్‌ని వదిలిపెట్టి పూర్తిగా పియానోపై దృష్టి పెట్టాలనుకుందట. కానీ, నాలుగు రోజులకే మనసు మార్చుకుని తిరిగి చెస్ ఆడడం మొదలుపెట్టిందట. తనకు ఇద్దరు కవల చెల్లెళ్లు ఉన్నారు. వారికి చదరంగమంటే అస్సలు ఇష్టముండదదట. బోధన ప్రతిభ గురించి తెలుసుకున్న అప్పటి బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునాక్.. ఈ చిన్నారిని ప్రత్యేకంగా కలుసుకుని అభినందించారట. చిన్నవయసు లోనే ఎన్నో ఘనతలు సాధించిన బోధన తన లక్ష్యం మాత్రం గ్రాండ్‌మాస్టర్ టైటిల్ పొందడమేనని చెబుతోంది.

## నేటి అలంకరణ

# శ్రీ కాత్యాయనీ దేవి



"ఈశానాం వామాంక నివాసినీ శ్రీ కాత్యాయని దేవ్యై నమః
శరణం ప్రపద్యే కాత్యాయని మహాదేవి శంకరార్ధ స్వరూపిణి
కళ్యాణం కురుమే దేవి శిశక్తి నమోస్తుతే
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
సర్వదోష ప్రశమని సర్వాలంకార సంయుతే
యావత్వాం పూజయిష్యామి తావత్వాం సుస్తిరాభవ
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
భౌమవారే ప్రియే దేవి కుజదోష నివారిణి
స్కందమాత్రే స్వర్ణ రత్న మననం ప్రతిగృహ్యతాం
శ్రీ కాత్యాయని దేవ్యై నమః
దేవి దేవి మహాదేవి శంకరార్ధ స్వరూపిణి
కాత్యాయనీ మహాదేవి కైలాసాచల వాసిని
తవపూజా భక్తియుక్త చేతసాహం సదాముదా
కరిష్యామి తవప్రీత్యై మమాభీష్టం ద్రుతం కురు
గ్రహదోషాది దుర్దోశాన్ క్షిప్రం నాశయ శాంభవి
కళ్యాణం కురుమే దేవి సౌభాగ్యంచ ప్రయశ్చమే
శ్రీ కాత్యాయని దేవ్యై నమః

**అమ్మవారికి అలంకారం:** ఎరుపు రంగు వస్త్రం
**పుష్పాలు :** ఎరుపు రంగు పూలు
**నైవేద్యం:** అమ్మవారికి ఉప్పువేసి వండిన ఏడు (7) అప్పాలు
**మంత్రం:** శ్రీ కాత్యాయని దేవ్యై నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.
శ్రీ కాత్యాయనీ దేవి అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

## నేడు అట్ల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఐదవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను నాలుగు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.
ఈ రోజు నైవేద్యం : వరిపిండితో చేసిన అట్లు.

# పెళ్లికి పూల దుపట్టా!









ఒకప్పుడు పెళ్లంటే ఏ పట్టు కట్టాలా అనే తెగ వెదికేవారు. ఇప్పుడు హల్దీ, మెహందీ, పెళ్లికూతుర్ని చేయడం... ఇలా సందర్భాలు బోలెడు. ప్రతి వేడుకలోనూ ప్రత్యేకంగా కనిపించాలన్న తపనే. ముఖ్యంగా హల్దీకి సిద్ధమయ్యే విషయంలో మరీ మరీ జాగ్రత్తలు తీసుకుంటున్నారు అమ్మాయిలు. క్యాండిడ్ పిక్‌లన్నీ దొరికేది ఇక్కడే మరి. అసలే పూలంత సుకుమారం అమ్మాయిలది. కాబట్టే, కవులు సైతం ఏడు మల్లెల ఎత్తు అంటూ ఆమె అందాన్ని పొగిడారు. అలాంటమ్మాయి పూల అలంకరణలో ఇంకెంత అందంగా ఉంటుంది? ఇదిగో ఇలా దేవకన్యలా మెరిసిపోతుంది. ఒకప్పుడు హల్దీ అంటే పసుపు దుస్తులు... పూల నగలకు చోటిచ్చేవారు. ఇప్పటి వధువులు అది పాత ఫ్యాషన్ అంటూ కొట్టిపారేయడం కాదు. పసుపు రంగు వస్త్రాకు జోడిగా కోటుగానో, చీర, లెహంగాలను చుట్టేస్తోనో, టాజిల్స్ లేదంటే ఓణీలానో పూలకు చోటిచ్చేస్తున్నారు. గులాబీ, మల్లె, చామంతి, బంతి, జాజి, విరజాజి, బటన్ డైసీ.. ఇవీ అవీ అని కాదు.. సీజన్‌కి తగనగ పూలతో దుస్తులు డిజైన్ చేయించుకుంటున్నారు. అలాంటి డిజైన్లే ఇవన్నీ. తాజా పూలల్లో ప్రకృతి సౌందర్యమంతా సొంతం చేసుకున్నట్టు వధువులూ అందంగా మెరిసిపోతున్నారు. కాబట్టే, హల్దీ వేడుకల్లో వీటికే ఇప్పుడు ఆదరణంతా. మీరూ పెళ్లి పీటలెకనకబోతున్నార? అయితే ప్రయత్నించేయండి మరి.





## నిమిషాల్లో బిసి బెలే బాత్ !




కన్నడిగుల వంటల్లో మనకు బాగా నచ్చేది బిసి బెలె బాత్. తరచూ చేసి, ఇష్టంగా తింటాం కనుక ఇది మనదే అనిపిస్తుంది. అయితే.. అప్పటికప్పుడు అన్ని దినుసులనూ వేయించి, నూరాలంటే కొంచెం పెద్ద ప్రహసనమని.. పౌడర్ కొనుక్కుంటాం. అందులో నిలవుండేందుకు రసాయనాలు కలుపుతారు. అందువల్ల ఈ పొడిని ఇంట్లోనే చేసుకుందామా.. ఇది చేసేందుకు.. శనగ పప్పు, ధనియాలు 4 చెంచాల చొప్పున, ఎండుకొబ్బరి తురుము 3 చెంచాలు, మినప్పప్పు, గసగసాలు 2 స్పూన్ల చొప్పున, నువ్వులు, ఆవాలు, జీలకర్ర చెంచా చొప్పున ఎండుమిరపకాయలు 12, లవంగాలు 3, యాలకులు 2, ఇంగువ ముప్పావు చెంచా, మిరియాలు అర చెంచా, దాల్చినచెక్క అంగుళం ముక్క, కరివేపాకు ఒక కట్ట, పావు చెంచా మెంతులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎలా చేయాలంటే.. కడాయిలో ఆవాలు, శనగ పప్పు, మినప్పప్పు, మెంతులు, జీలకర్ర, ధనియాలను ఒక దాని తర్వాత ఒకటి చొప్పున వేసి వేయించాలి. అవి మంచి వాసన వస్తుండగా పల్లెంలోకి తీసి, నువ్వులు, గసగసాలను వేయించి తీయాలి. తర్వాత.. దాల్చినచెక్క, లవంగాలు, మిరియాలు, యాలకులకు వేయించాలి. వాటినికూడా తీసి.. కరివేపాకు, ఎండు మిరపకాయలను.. అవీ వేగాక..కొబ్బరి తురుమును వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఇంగువ జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీన్ని తడిలేని, గాలిచొరబడని సీసాలో భద్రం చేసుకుంటే సిర.. ఎప్పుడంటే అప్పుడు 'బిసిబెలెబాత్' చేసుకోవచ్చు.

### చెలి చిట్కా

పెదవులు కొరికే అలవాటు వలన పెదవి ఎండి పోయి నట్లుగా కనిపిస్తుంది

## కాబోయే అమ్మ జాగ్రత్తలు



గర్భధారణ... ఈ తొమ్మిది నెలల ప్రయాణంలో ప్రతి రోజూ కీలకమే. అయితే, ఎన్ని జాగ్రత్తలు. సుకున్నా సరే రకరకాల కారణాలతో గర్భిణుల్లో జ్వరం, ఒళ్లు నొప్పులు... వంటివి స్తుంటాయి. అయితే, వీటి చికిత్సకు ఉపయోగించే పారాసిటమాల్ టాబ్లెట్ల విషయంలో గ్రత్తగా ఉండాలని చెబుతున్నాయి తాజా బీఎమ్సీ ఎన్విరాన్మెంటల్లోని అధ్యయనాలు, టిలో వాడే అసిటమినోఫెన్ అనే రసాయనం... శిశువుల్లో ఆటిజం, ఏడీహెచ్‌ఎ వంటి వ్యారోడెవలప్మెంటల్ డిజార్డర్ల(ఎన్డీడీ)కు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పరిశోధకులు దీనికోసం శాస్త్రవేత్తలు లక్షమంది నుంచి డేటాను తీసుకొన్నారు. మునుపటి "ధ్యయనాలనూ విశ్లేషించారు. ప్రెగ్నెన్సీ సమయంలో ఈ అసిటమినోఫెన్ రసాయనం ఉన్న కాబ్లెట్లు వాడిన వారి పిల్లల్లో తరవాత కాలంలో ఎన్డీలు వచ్చే ముప్పు పెరిగినట్లు పెర్తించారు. అందుకే, వైద్యుల పర్యవేక్షణలో దీన్ని తక్కువ రోజులు వాడాలని, మోతాదు కూడా తక్కువగా ఉండేట్లు చూసుకోవాలని సూచిస్తున్నారు పరిశోధకులు.

# ఇంట్లో తమలపాకు ..

**హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే తమల పాకులు తెలియనివారుండరంటే అతిశయోకి కాదేమో, వీటికి ఔషధగుణాలే కాదు, సాంస్కృతిక ప్రాధాన్యమూ ఎక్కువే. మరి ఇంకేం, దీన్ని పెంచే విధానమే కాదు, మరెన్నో ఆసక్తికర విషయాలూ తెలుసుకుందామా!**

తమలపాకుల్నే నాగవల్లి ఆకులనీ పిలుస్తారు. దక్షిణాసియా మొత్తం విరివిగా కనిపించే ఈ మొక్కను ఒక్కసారి నాటితే చాలు ఏళ్లు బతికేస్తుంది. దీన్ని ఆంగ్లంలో బీటల్ అని పిలుస్తారు. ఇది తమిళంలో వెట్రిల అనే పదం నుంచి వచ్చింది. దీనికి మూలం పోర్చుగీసు భాషట. తమలపాకుల్ని ఉత్తర భారతంలో పానా ఆకులుగా పిలుస్తారు. హిందూ సంస్కృతి పూజల్లో, శుభ సందర్భాల్లో వీటిది అగ్రస్థానం. ఈ మొక్కను నాటడానికి నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. అయితే, నేల పొడిబారకుండా తేమగా ఉంచుకోవడమూ ముఖ్యమే. కొద్దిగా ఆమ్లతత్వం ఉంటే ఇవి చక్కగా ఎదుగుతాయి. ఇది పెప్పర్ కుటుంబానికి చెందినది కావడంతో మాస్ పోల్స్, ఎత్తైన చెట్లు, గ్రిల్స్ వంటివాటిపైకి సులువుగా ఎగబాకుతుంది.



**సులువుగా పెరుగుతుందిలా...** తమలపాకు మొక్కను నాటితే ఎక్కువ శ్రద్ధ పెట్టాలేమా అన్న భయం అక్కర్లేదు. దీన్ని పెంచేందుకు నీరు నిలవని సారవంతమైన మట్టి అవసరం. నీళ్లూ రోజు పోయాలి. తేమ నిలిచి ఉండేందుకు మొక్క చుట్టూ ఉన్న మట్టిలో కోకోపీట్ కలిపితే సరి. దీనికి ప్రత్యక్ష సూర్యకాంతి అవసరం లేదు. నీడలోనూ ఆరోగ్యంగానే ఎదుగుతుంది. తమలపాకు మొక్కకు ఎరువుల అవసరం పెద్దగా లేకపోయినా పెద్దగా, నాణ్యంగా ఆకులు రావాలంటే మాత్రం ప్రతి ఇరవై రోజులకోసారి నైట్రోజన్ ఎక్కువగా ఉండే ఫెర్టిలైజర్‌ని వేయాలి. దీన్ని కొమ్మ కత్తిరింపుల ద్వారానూ పెంచుకోవచ్చు. ఎండిన కొమ్మలు, కింది భాగంలో ఉన్నవి తీసేస్తూ ఉంటే పైవి నిగనిగలాడుతూ వస్తాయి. ఇక, చీడపీడల విషయానికి వస్తే తెల్లదోమ కనిపిస్తే.. చెంచా వేపనూనెను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరి. ఎక్కడైనా ఆయిలీ ప్యాచెస్ కనిపిస్తే ప్రూనింగ్ చేసేయండి చాలు.

**ఎన్నెన్నో ప్రయోజనాలు :**



తమలపాకుల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ,సి,లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫైబర్ కూడా ఎక్కువే నూనెలు, ఇతర పదార్థాలు ఆక్సీకరణకు గురై చెడిపోవడాన్ని ర్యాన్సిడిటీ అంటారు. ఈ ప్రక్రియను తమలపాకు అడ్డుకుంటుంది. నువ్వుల నూనె, ఆవనూనె, వేరుశనగనూనెలు పాడవకుండా వాటిల్లో ఓ తమలపాకు వేసి నిల్వ చేస్తే సరి.

# వృద్ధాశ్రమంలో నవ్వుతూ బతకండి!

### వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నేను నలుగురు బిడ్డలు ఉన్న అనాధను. కోట్ల ఆస్తి సంపాదించి ఇచ్చినా కూడు పెట్టేవారు లేరు. నాతో నేను బతుకుతూ, పరాయి పనిమనిషి తోడుగా బతుకుతున్నాను. మా రోజుల్లో పిల్లలే సంపద అనే భావన ఉండేది. అందుకే ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలను కనిపెంచాను. నేను మొదటి శ్రేణి విద్యార్థిని అయినా నా పిల్లలకు సరిగా చదువు అబ్బలేదు. నేను పదవతరగతిలో మా స్కూలు టాపర్‌ను. గొప్ప చదువులు చదవాలని ఆశ ఉన్నా, సంపన్న కుటుంబంలో పుట్టినా ఆ కోర్కె తీరలేదు. నాలాగే పదవతరగతి చదివిన భూస్వామి కొడుక్కిచ్చి నా పెళ్ళి చేశారు. అతనికి స్థిరత్వం, చొరవ, తెలివితేటలు తక్కువ. అయినా అతన్నే దైవంగా భావించి రాత్రి పగలు కష్టపడి వ్యవసాయం చేయించాను. మా ఆస్థిని రెట్టింపు చేశాను. ఇద్దరు కూతుళ్ళు పదవతరగతి ఫెయిలయ్యారు. ఇక చదవలేమని, చదువువద్దని మొండికేశారు. ఇక చేసేది లేక మంచి సంబంధాలు చూసి పెళ్ళి చేశాము. పెద్ద అబ్బాయి అతికష్టం మీద ఇంటర్ వరకు చదివాడు. రెండవ వాడిని డొనేషన్ కట్టి ఇంజినీరింగ్‌లో చేర్పించాము. వాడు చదువు మానేసి తిరుగుళ్ళు నేర్చుకున్నాడు. మా కులం కాని అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అయినా నా భర్తను బలవంతంగా ఒప్పించి కొడుకు కోడల్ని ఆదరించాము. తరువాత పెద్దవానికి ఒక కలిగినింటి అమ్మాయిని తెచ్చి పెళ్ళి చేశాము. నలుగురు పిల్లలకు ఆస్తులు పంచి ఇచ్చాము. నా భర్త ముందు జాగ్రత్తగా నా పేరుతో మూడు అంతస్తుల మేడ కట్టించాడు. పదేళ్ళ క్రితం నా భర్త క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. మావారు చనిపోయిన తరువాత మా బిడ్డల పరిస్థితి అర్థం అయ్యింది. ఎవరికి వారు రహస్యంగా నా పేరున ఉన్న ఇల్లు రాయించుకోవాలని, నగలు తీసుకోవాలని ప్రయత్నించారు. ప్రేమ నటించారు. పిల్లలను నమ్మి ఆస్తి, నగలు పోగొట్టుకుంటే బతుకు ఎలా ఉంటుందో మా అమ్మమ్మను చూసి గ్రహించాను. ఆమెకు నలుగురు కోడుకులు మా అమ్మ ఒక్కతే కూతురు. ఆమె చివరి రోజుల్లో తన పేర ఉన్న ఆస్తి నగలు మా అమ్మకు ఇచ్చేసింది. అయితే స్వార్థ పరురాలైన మా అమ్మ తన తల్లికి బతికి ఉండగానే నరకం చూపింది. అందుకని నేను నాపేరుతో ఉన్న రెండు కోట్ల విలువైన ఇల్లు, 50 సవర్ల బంగారం ఎవరికీ ఇవ్వలేదు. దీనితో అందుకు పిల్లలు అలిగి మా ఇంటికి రావడం మానేశారు. రెండు అంతస్తుల్లో వచ్చే అద్దెతో ఒక పనిమనిషి తోడుతో బతుకుతున్నాను. నా వయస్సు 70 ఏళ్ళు. ఇంకా బతకాలని ఆశలేదు. చావడానికి ధైర్యం చాలడం లేదు. మనశాంతితో చివరి రోజులు గడవడానికి మార్గం చెప్పండి.

**-ఒక సోదరి, శ్రీకాళహస్తి**



**జవాబు:** అమ్మా మీ పరిస్థితికి జాలిపడుతున్నాను. ఇప్పటి పిల్లల్లో కొందరు మానవత్వం మరచి ప్రవర్తిస్తున్నారు. ఎంత డబ్బు, సంపద వున్నా తృప్తి లేకుండా అడ్డదారుల్లో సంపాదించాలని తపిస్తున్నారు. ఆధునిక జీవన విధానాలు, ప్రమాణాలు, సంస్కృతిలో వస్తున్న మార్పే ఇందుకు కారణం. మీరు ప్రకృతిని ఆదర్శంగా తీసుకుని, మారుతున్న సమాజాన్ని గమనించి మీకు మీరే, మీతో మీరే అన్నట్టు బతకడం నేర్చుకోండి. మీ ఆరోగ్యం ఎలా ఉందో తెలపకపోయినా, వయస్సును బట్టి వృద్ధాప్య సమస్యలు ఉంటాయని భావిస్తున్నాను. ఈ వయస్సులో ఒంటరిగా ఉండటం అంత శ్రేయస్కరం కాదు. మీ వద్ద నగల కోసం ఎవరైనా దురాగం చేయవచ్చు. యే అర్ధరాత్రో అపరాత్రో ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి ఏదైనా వృద్ధాశ్రమంలో చేరిపోండి. మీ నగలు, ఇంటి అద్దెద్వారా వచ్చే డబ్బుతో వృద్ధాశ్రమంలో హాయిగా బతకవచ్చు. నలుగురి మధ్య నవ్వుతూ హాయిగా బతకడానికి ప్రయత్నం చేయండి. కన్న బిడ్డలు చూడలేదన్న సెంటిమెంటుతో బాధపడడం మానేయండి. మీ మరణానంతరం ఇల్లు ఏమి చేయానుకుంటున్నారో వీలునామా రాసి పెట్టండి.

खाद्य प्रसंस्करण उद्योग मंत्रालय
भारत सरकार

# భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థకు
## ఒక స్వాగత సింహ ద్వారం



4వ ఎడిషన్

WORLD FOOD INDIA 2025 25th to 28th September
प्रसंस्करण से समृद्धि

ప్రారంభోత్సవం

# శ్రీ నరేంద్ర మోదీ
భారత ప్రధానిచే

25 సెప్టెంబర్, 2025 | 18.00 గం.లు ఆపై | భారత మండపం, న్యూఢిల్లీ

## వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 ముఖ్యాంశాలు

**ప్రపంచంతో సారూప్యం, అపరిమిత అవకాశాలు**
1800+ ప్రదర్శకులు, 500+ అంతర్జాతీయ కొనుగోలుదారులు, 100+ దేశాలు.

**సుమధురిమలు, భవిష్య సంభావాలు మరియు భాగస్వామ్యాలు**
లైవ్ ఫుడ్ జోన్స్, వినూత్న ఉత్సవ కేంద్రాలు మరియు క్రమ-విక్రయ సమావేశాలు.

**జీవ-పర్యావరణ సంరక్షణకు పురోగతి**
ప్రపంచ ఆహార నిబంధనల శిఖరాగ్ర సమావేశం 2025 మరియు ఇండియా అంతర్జాతీయ సముద్ర ఆహారోత్పత్తుల ప్రదర్శన, CEO రౌండ్ టేబుల్స్ స్టార్ట్-అప్ షోకేస్‌లు మరియు విషయ సంబంధిత సదస్సులు.

**ప్రపంచం నుండి భారత్‌కు, ఒకే పైకప్పు నీడలో**
20+ దేశాల శిబిరాలు & 25+ రాష్ట్రాలు పాల్గొనటం.

## గత 11 సంవత్సరాలలో లక్ష్య సాధనలు

**విలువల చోదకత్వం, పురోగతి సాధికారిత**
ఫుడ్ ప్రాసెస్సింగ్ పరిశ్రమల నుండి గ్రాస్ వేల్యూయాడెడ్ (GVA) 2014-15లోని రూ.1.34 లక్షల కోట్ల నుండి 2023-24లో 2.24 లక్షల కోట్లకు పెరుగుదల.

**ప్రపంచ వేదికపై భారతీయ ఉత్పత్తుల చేరవేత**
ఇండియా నుండి ప్రోసెస్ట్ అయిన ఆహార ఎగుమతులు 2014-15లోని రూ.33 వేల కోట్లు నుండి 2024-25లో సుమారు రూ.86 వేల కోట్లుకు రెట్టింపు అయ్యాయి.

**విశ్వ విశ్వాస, ఇండియా యొక్క అవకాశం**
ఇండియాలోని ఫుడ్ ప్రాసెస్సింగ్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 2014-15 మరియు 2024-25 మధ్యలో రూ.53 వేల కోట్లు పై బడింది.

**ఒక దశాబ్ద కాలం యొక్క దృఢమైన, స్వయం పోషక పెరుగుదల**
ఈ రంగం అత్యంత ప్రశంసనీయ పెరుగుదల సాధించి మరియు 2023-24 ముగింపుగా గత తొమ్మిది సంవత్సరాలు పైగా 6.55% వార్షిక సగటు పెరుగుదల రేట్‌ను దాటింది.

DD న్యూస్‌పై ప్రత్యక్ష ప్రసారం

www.worldfoodindia.gov.in @worldfoodindia

WFI 2025 వీక్షించటానికి స్కాన్ చేయండి